జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 09 | హైదరాబాద్, అక్టోబరు 30 శనివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# కొత్త రికార్డులు సృష్టిస్తున్న ధరణి

హైదరాబాద్, అక్టోబరు 29, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు మానస పుత్రిక, భూ సంస్కరణలో భాగంగా దేశంలోనే తొలిసారిగా ధరణి పోర్టల్‌ను తీసువుకుచ్చి నేటికి ఏడాది పూర్తయ్యింది. గతేడాది అక్టోబర్ 29వ తేదీన ఈ ధరణి పోర్టల్‌ను ప్రారంభించగా.. నేటితో ఈ పోర్టల్ విజయవంతంగా ఒక సంవత్సరం తన కార్యకలాపాలను పూర్తి చేసుకుంది. రెవెన్యూ పరిపాలనలో సురక్షితమైన, అవాంతరాలు లేని, ట్యాంపర్ ప్రూఫ్, విచక్షణ లేని సేవలను అందించే వినూత్నమైన, అత్యాధునిక ఆన్‌లైన్ పోర్టల్ ఈ ధరణి. భూ సంబంధిత లావాదేవీలకు ధరణి వన్%--%స్టాప్ పరిష్కారాన్ని అందిస్తుంది. ధరణి ప్రారంభంతో రిజిస్ట్రేషన్ సేవలు ప్రజల ఇంటి వద్దకే చేరాయి. ధరణికి ముందు 141 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మాత్రమే రిజిస్ట్రేషన్లు జరిగేవి. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో 574 తహశీల్దార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. భూపరిపాలనలో ధరణి కొత్త ప్రమాణాలను నెలకొల్పింది. మొదటి సంవత్సరంలోనే ధరణి సాధించిన ప్రగతి అంతాఇంతా కాదు. ఈ ఏడాదిలో ధరణి వెబ్ పోర్టల్ 5.17 కోట్ల హిట్‌లను సాధించగా, ధరణి ద్వారా దాదాపు 10 లక్షల లావాదేవీలు పూర్తయ్యాయి. ఇంతకు ముందు పట్టాదార్ పాసుపుస్తకాలు ఇవ్వని దాదాపు 1,80,000 ఎకరాల భూమిని ఈ ఏడాది కాలంలో ధరణి పరిధిలోకి తీసుకొచ్చారు. నిత్యం పెరుగుతున్న మార్పులు, (మిగతా 5లో..)

# ప్రముఖ నటుడు పునీత్ రాజ్ కుమార్ కన్నుమూత



కర్ణాటక, అక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: కన్నడ పవర్ స్టార్, స్టార్ హీరో పునీత్ రాజ్ కుమార్ కన్నుమూశారు. నేడు ఉదయం జిమ్ చేస్తూ గుండెపోటు కి గురయ్యారు. చికిత్స నిమిత్తం బెంగళూరు లోని విక్రమ్ ఆసుపత్రి కి తరలించడం జరిగింది. వెనిలేటర్ పై చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. పునీత్ రాజ్ కుమార్ మరణం తో సినీ పరిశ్రమ లో విషాద ఛాయలు చోటు చేసుకున్నాయి. ఆయన మృతి పట్ల ప్రముఖులు, అభిమానులు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నారు. ఈ విషయం పట్ల తెలుగు సినీ పరిశ్రమ కి చెందిన ప్రముఖులు సైతం సోషల్ మీడియా వేదిక గా కన్నీటి వీడ్కోలు పలుకుతున్నారు. ఈయన మరణం కన్నడ మరియు భారతీయ సినీ పరిశ్రమ కి తీరని నష్టం అంటూ చెప్పుకొచ్చారు.



www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

మిత్రులారా !

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహా క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేద్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహా క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్ధే అంబేద్కరిజం. అంబేద్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహా క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.
2. స్నేహా మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహా సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.
3. స్నేహా వాణి: స్నేహా క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.
4. స్నేహా మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.
5. స్నేహా స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.
6. స్నేహా టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.
7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.
8. అంబేద్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.
9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రొడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.
10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.
11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.
12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
13. స్నేహా హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.
14. అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్‌గా తయారు కావడం.
15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in



## పునీత్‌ది చనిపోయే వయస్సు కాదు.. జీర్ణించుకోలేకపోతున్నా

కర్ణాటక, అక్టోబరు 29, ప్రజాపాలన ప్రతినిధికన్నడ పవర్ స్టార్ పునీత్ రాజ్ కుమార్ మరణం పట్ల ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ప్రధాని మోడీ దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. పునీత్ మరణం బాధించిందన్నారు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు. పునీత్ మరణం కలచి వేసిందన్నారు ప్రధానమంత్రి నరేంద్రమోడీ. గొప్ప టాలెంట్ ఉన్న వ్యక్తిని క్రూరమైన విధి మన నుంచి దూరం చేసిందని ప్రధాని ట్వీట్ చేశారు. పునీత్ మృతికి సినీ రాజకీయ ప్రముఖులు, క్రికెటర్లు సంతాపం తెలిపారు. పునీత్ తో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఆయన మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని చెప్పారు. పునీత్ ది చనిపోయే వయస్సు కాదన్నారు. చిన్న వయసులో రాజ్ కుమార్ ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా బాధించిందన్నారు. రాజ్ కుమార్ మృతి కన్నడ సినీ పరిశ్రమకు తీరని లోటన్నారు.

# నేడే హుజురాబాద్ పోలింగ్

## అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన ఎన్నికల అధికారులు




హుజురాబాద్, అక్టోబరు 29, ప్రజాపాలన ప్రతినిధి: మొన్నటి వరకు నేతల వంతు. ఇప్పుడు ఓటర్ల వంతు. హుజురాబాద్ ప్రజలు తమ ఓపీనియన్‌ను చెప్పే టైం వచ్చింది. శనివారం ఉదయం నుంచి పోలింగ్ జరుగుతుంది. ఉప ఎన్నికకు ఏర్పాట్లన్నీ పూర్తి చేసింది ఎన్నికల సంఘం. మూడు నెలల నుంచి రాజకీయ వేడిని పెంచిన హుజురాబాద్‌లో పోలింగ్ సమయం వచ్చేసింది. నేడు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. మొత్తం 30 మంది పోటీలో ఉన్నారు. 2 లక్షల 37 వేల 36 మంది ఓటర్లు ఉన్నారు. మహిళలు లక్షా 19వేల 102మంది, పురుషులు లక్షా 17వేల 993మంది ఉన్నారు. పోలింగ్ సిబ్బంది సామగ్రితో కేంద్రాలకు చేరుకున్నారు. ఉప ఎన్నిక పోలింగ్ కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. చాలా చోట్ల చెక్‌పోస్టులు పెట్టి వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. నేతల వాహనాలను సైతం చెక్ చేశారు. 20 కంపెనీల కేంద్ర బలగాలు, 4 వేల మంది రాష్ట్ర పోలీసులు బందోబస్తులో ఉన్నారు. మొత్తం 306 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. 172 సమస్యాత్మకమైనవిగా, 63 అత్యంత సమస్యాత్మకమైనవిగా గుర్తించి (మిగతా 5లో..)

# బాణాసంచాపై సుప్రీంకోర్టు నిషేధం..

## గ్రీన్ క్రాకర్స్ తయారీకి మాత్రమే అనుమతి..

న్యూఢిల్లీ, అక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: బాణసంచా కాల్చడాన్ని నిషేధిస్తూ సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు శుక్రవారం వెలువడ్డాయి. మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం బాణాసంచా తయారీ, అమ్మకాలపై సర్వోన్నత న్యాయస్థానం పూర్తి నిషేధం విధించింది. కోర్టు ఆదేశాల మేరకు తయారు చేసిన, తయారు చేయని అటువంటి బాణసంచాలను ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో విక్రయించడానికి అనుమతించబడదని సుప్రీంకోర్టు తెలిపింది. అదే సమయంలో గ్రీన్ బాణసంచా మాత్రమే తయారు చేసి విక్రయించవచ్చని సుప్రీంకోర్టు తెలిపింది. ఇది కాకుండా, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌తో సహా ఆన్‌లైన్ ఈ-కామర్స్ కంపెనీలు ఆన్‌లైన్‌లో బాణసంచా అమ్మడానికి వీల్లేదని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ-కామర్స్ కంపెనీ బాణాసంచా విక్రయిస్తే, కోర్టు ధిక్కారానికి పాల్పడినందుకు (మిగతా 5లో..)



# ఆసరాగా నిలుస్తున్న జన్ ధన్ పథకం..

## ఇప్పటి వరకు ఎంత మంది ఖాతాలు తీసుకున్నారో తెలుసా..?




న్యూఢిల్లీ, అక్టోబరు 29 ప్రజాపాలన ప్రతినిధి: ప్రధానమంత్రి జన్ ధన్ యోజన .. దేశ ప్రజలందరికీ సుపరిచితమైన పేరు ఇది. ఈ పథకం ద్వారా ఎంతో ప్రయోజనాలు తీసుకువచ్చింది కేంద్ర ప్రభుత్వం. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్రంలో అధికారంలో భారతీయ జనతా పార్టీ తొలి విడత సంకీర్ణ ప్రభుత్వం అమలు చేసిన కొన్ని కీలకమైన పథకాల్లో ఇదీ ఒకటి. దిగువ మధ్య తరగతి, పేద కుటుంబాలకు చెందిన వారు జీరో బ్యాలెన్స్‌తో బ్యాంకుల్లో అకౌంట్లను తెరవడానికి ఉద్దేశించిన స్కీమ్. ఒకరకంగా నరేంద్ర మోడీ మానస పుత్రికగా దీనిని చెప్పుకోవచ్చు. ఈ జన్ ధన్ యోజన కింద బ్యాంకు ఖాతాలు అక్టోబర్ 2021 వరకు ఏడు సంవత్సరాలలో 44 కోట్లకు పెరిగాయని ఆర్థిక మంత్రిత్వశాఖ శుక్రవారం తెలిపింది. ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన ఆగస్టు 15, 2014న ప్రధాన నరేంద్రమోడీ ప్రకటించారు. అందరికి జీరో అకౌంట్ బ్యాంకు ఖాతా ఉండి సౌలభ్యం పొందడానికి ఆగస్టు 28, 2014లో ఈ పథకాన్ని ప్రారంభించారు మోదీ. ఈ జాతీయ మిషన్ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా బ్యాంకింగ్, క్రెడిట్, ఇన్సూరెన్స్, పెన్షన్ వంటి ఆర్థిక సేవలను పొందేలా చేయడం కోసం దీనిని ప్రారంభించారు. నేషనల్ ఇ-సమ్మిట్ ఆన్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజర్-రోడ్ మ్యాప్ ఫర్ యాన్ ఇన్‌క్లూజివ్ భారత్ అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో ఆర్థిక సలహాదారు మనీషా సెన్‌శర్మ మాట్లాడారు. ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన ప్రారంభించిననాటి నుంచి ప్రజల నుంచి ఆదరణ లభిస్తోందని అన్నారు. ఈ ఖాతాల ద్వారా ఎంతో (మిగతా 5లో..)

## టాస్క్ ఫోర్స్ పోలీసుల తనిఖీల్లో గుడుంబా ముడిసరుకులు, పొగాకు ఉత్పత్తుల స్వాధీనం



బెల్లంపల్లి అక్టోబర్ 29 ప్రజా పాలన ప్రతి నిధి: బెల్లంపల్లి మండలం తాళ్ల గురజాల పోలీస్ స్టేషన్ పరిధిలోని బట్వాన్ పల్లి లో గురువారం నాడు టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆకస్మిక తనిఖీల్లో గుడుంబా తయారీకి వినియోగించే ముడిసరుకులు మరియు నిషేధిత పొగాకు ఉత్పత్తులు పట్టుకున్నట్లు రామగుండం టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం ముందే అంజనా నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ మహేందర్ ఆదేశాల మేరకు గురువారం నాడు బట్ వానపల్లి గ్రామానికి చెందిన నాంపల్లి రవీందర్ అను వ్యక్తి కిరాణ దుకాణాన్ని తనిఖీ చేయగా, గుడుంబా (నాటుసారా) తయారీకి ఉపయోగించేటువంటి సుమారు 75 కిలోల పటిక మరియు 17 కిలోల బెల్లం, 5 వేల రూపాయల విలువ గల నిషేధిత పొగాకు ఉత్పత్తులు లభ్యం అయ్యాయని, నిందితుడిని విచారించగా, బెల్లంపల్లికి చెందిన అమ్రాన్ అనే వ్యక్తి తనకు అమ్మినట్టుగా తెలియజేశాడని ప్రస్తుతానికి అమ్రాన్ పరారీలో ఉన్నాడని, పట్టుబడిన వ్యక్తిని మరియు బెల్లం, పటికను తదుపరి విచారణ నిమిత్తం తాళ్ళ గురిజాల పోలీస్ లకు అప్పగించడం జరిగిందని తెలిపారు.ఈ టాస్క్ లో టాస్క్ ఫోర్స్ ఎస్ ఐ లచ్చన్న, టాస్క్ ఫోర్స్ సిబ్బందిశ్యామ్ సుందర్ , శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## షర్మిలమ్మపై మంత్రి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి..



తల్లాడ, అక్టోబర్ 29 (ప్రజాపాలన న్యూస్ ):వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తనయ షర్మిలమ్మ పై మంత్రి నిరంజన్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ నంబూరి శ్రీనివాసరావు ఖండించారు. శుక్రవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన వైఎస్.రాజశేఖర్ రెడ్డి కూతురుపై ఇలా వ్యాఖ్యలు చేయటం బాధాకరమన్నారు. నిరుద్యోగులే ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారన్నారు. మంత్రి నిరంజన్ రెడ్డి అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నారని, రాష్ట్రంలో ఏం జరుగుతుందో ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పటివరకు నోటిఫికేషన్లు జారీ చెయ్యకుండా నిరుద్యోగుల ఆత్మబలిదానాలు జరుగుతుంటే వారి కుటుంబాల్లో ఆత్మ స్థయిర్యం నింపుతున్న షర్మిలక్కకు జనం పలుకుతున్న నీరాజనాలు తట్టుకోలేని వారు ఇలాంటి కుసంస్కార వ్యాఖ్యలు చేస్తారని విమర్శించారు. వెంటనే ఈ మాటలను వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఖండించిన వారిలో వైఎస్సార్ టిపీ నాయకులు నరసింహారెడ్డి, నాయకులు పాపిరెడ్డి, కోడవటి వెంకటేశ్వరరావు, బుజ్జి సాహెబ్, హక్కుల హరీష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అన్నారుగూడెం వాసికి గణితంలో ఓయూ డాక్టరేట్..



తల్లాడ, అక్టోబర్ 29 (ప్రజాపాలన న్యూస్) : ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో ఒక పేద, మధ్యతరగతికి రైతు కుటుంబానికి చెందిన దొడ్డ శంకర్రావు వరలక్ష్మి ల కుమార్తె దొడ్డ రమ్యకు ఉస్మానియా యూనివర్సిటీ మ్యాథమెటిక్స్ వి భాగంలో న్యూమరికల్ సిమ్యులేసన్ ఆఫ్ బౌండరీ లేయర్, ఫ్లో ఎండ్ హీట్ ట్రాన్స్ఫర్ ఎనాలసిస్ ఆఫ్ నాన్ ఫ్లూయిడ్ ఓవర్ ఆన్ నాన్ లీనియర్ స్ట్రెచ్చింగ్. అనే అంశంపై ప్రొఫెసర్ జె. ఆనందరావు పర్యవేక్షణలో పరిశోధనలు చేసినందుకుగాను ఉస్మానియా యూనివర్సిటీ లో గురువారం జరిగిన 81 వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ఆమెకు అపూర్వమైన గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. అనంతరం డాక్టరేట్ గ్రహీత దొడ్డ రమ్య మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించి, చదువుపై ఉన్న మక్కువతో నేను పడిన కష్టాన్ని గుర్తించి నాకు ఇంతటి గౌరవం అందించిన రాష్ట్ర గవర్నర్ మరియు ప్రొఫెసర్లకు ధన్యవాదాలు తెలియజేస్తూ న్నాను నాకు చదువుకోవడానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని ఆమె అన్నారు. ఇంతమంది అధికారుల మధ్య నేను డాక్టరేట్ పొందడం నాకు ఎంతో ఆనందంగానూ, గర్వంగానూ ఉందని ఈ సందర్భంగా ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఏక కాలంలో ఒకవైపు కుటుంబ బాధ్యతలు చూసుకుంటూ, మరోవైపు చదువుపై ఉన్న మక్కువతో కష్టపడి పిహెచ్ డి పూర్తిచేసుకుని డాక్టరేట్ పట్టాను పొందిన రమ్యను తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు అదేవిధంగా పలువురు ప్రొఫెసర్లు, రాజకీయ నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు, రైతులు, గ్రామ ప్రజలు ప్రశంసించారు.

## వ్యాసరచన పోటీల్లో తృతీయ బహుమతి



నరేష్, అక్టోబరు 29, ప్రజాపాలన ప్రతినిధి:వికారాబాద్ బ్యూరో 29 అక్టోబర్ ప్రజాపాలన : ఫ్లాగ్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో తృతీయ బహుమతి రావడం సంతోషంగా ఉందని విద్యార్థి నరేష్ అన్నారు. శుక్రవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 24న వ్యాసరచన పోటీలు ఎస్పీ కార్యాలయంలో నిర్వహించారు. దానిలో భాగంగా శుక్రవారం జిల్లా ఎస్పీ నారాయణ చేతులమీదుగా బహుమతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి బోయ నరేష్ మాట్లాడుతూ... పోలీసుల సేవలు వెలకట్టలేని వని, ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా నిత్యం పని చేస్తారన్నారు. పోలీసులు వారి జీవితం మొత్తం ప్రజల కోసం అంకితం చేస్తారన్నారు. పోలీసు వ్యవస్థ లేకుంటే దేశంలో అల్లకల్లోలం జరిగి అశాంతితో రగిలిపోయేదని పేర్కొన్నారు. పోలీసులను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. వ్యాసరచన పోటీల్లో తనకు తృతీయ బహుమతి రావడం సంతోషంగా ఉందని, జిల్లా ఎస్పీ నారాయణ చేతుల మీదిగా బహుమతి అందుకోవడం మరింత సంతోషంగా ఉందన్నారు.

## కోరుట్ల పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాలి

**కోరుట్ల మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్**



కోరుట్ల, అక్టోబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి):కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ హైదరాబాద్, మరియు కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆదేశాల మేరకు ఏస్. డబ్లు.ఎం రూల్స్ -2016, ప్రకారం పట్టణంలోని వాణిజ్యం , వ్యాపార సముదాయాల వారు వారి దుకాణాల నుండి వెలువడే చెత్తను తడి , పొడి, హానికారక చెత్తగా వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలి. పర్యావరణ, అటవి మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ జారీ చేసిన ప్రకటన నెంబర్. జీ. ఏస్. అర్.517(బి) ప్రకారం 75 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లను , సింగిల్ యూస్ ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ వస్తువులను వినియోగించినట్లు అయితే 1000 నుండి 25000 వేల రూపాయలు జరిమానా విధించడంతో పాటు చట్ట పరంగా చర్యలు తీసుకోబడును అని తెలియజేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ పట్టణంలోని వాణిజ్య, వ్యాపారస్తులు చెత్తను తడి, పొడి, హానికారక చెత్తగా వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందించాలి,75 మైక్రాన్ల కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ కవర్లు, సింగల్ యూస్ ప్లాస్టిక్ గ్లాసులు, వస్తువులను వాడకుండా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ , శానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్,మరియు జవాన్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మోటమర్రి జిల్లా పరిషత్ హైస్కూల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలి




బోనకల్, అక్టోబర్ 29 ప్రజాప్లాలన ప్రతినిధి: అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్మ ధిర నియోజకవర్గ ఆధ్వర్యంలో బోనకల్ మండలం లోని మోటమర్రి జిల్లా పరిషత్ హైస్కూల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని పాఠశాల విద్యార్థులతో కలిసి స్కూల్ గేటు ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మదుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ మోటమర్రి జిల్లా పరిషత్ హైస్కూల్లో తెలుగు హిందీ ఇంగ్లీష్ బయాలజీ సోషల్ సబ్జెక్టు మరియు పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల కేవలం ఇద్దరు మాత్రమే రెగ్యులర్ టీచర్లు ఉన్నారని మిగతా సబ్జెక్టులకు టీచర్ లేకపోవడం వల్ల విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని కెసిఆర్ ప్రభుత్వం బతుకమ్మల పుష్కరాల పేరుతో వేల కోట్లు ఖర్చు చేస్తూ పేద విద్యార్థులు చదువుకొని ప్రభుత్వ పాఠశాలలకు టీచర్లు లను నియమించకుండా ఒక కేసీఆర్ నియంతలా వ్యవహరిస్తున్నారని తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా దియో ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం మధిర డివిజన్ కార్యదర్శి సురేష్ మండల నాయకులు క్రాంతి వెంకట్ గోపి నరేంద్ర సాయి మౌనిక వేదన స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కల్పనకు బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి: జిల్లా కలెక్టర్ నిఖిల




వికారాబాద్ బ్యూరో 29 అక్టోబర్ ప్రజాపాలన : ఉపాధి కల్పన పెంపొందించుటకు, ప్రభుత్వ లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నిఖిల సూచించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖలు, పంట రుణాలపై డీసీసీ, డి ఎల్ ఆర్ సి సమీక్ష సమావేశంలో పాల్గొని గత సంవత్సరం తీసుకున్న నిర్ణయాలు, దానికి సంబందించిన పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో ఖరీఫ్ కాలములో పంట రుణాల క్రింద 97,492 అకౌంట్లకు గాను రూ. 1028 కోట్ల ఋణ లక్ష్యం కాగా, సెప్టెంబర్ మసాంతం వరకు 80,513 మంది రైతులకు రూ. 813 కోట్ల రుణాలు అందించడం జరిగిందని ఎల్డిఎం రాంబాబు కలెక్టర్ కు తెలియజేసినారు. వ్యవసాయ కల పరిమితి రుణాల క్రింద జిల్లాలో 963 కోట్లు లక్ష్యానికి రూ. 364 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరగతి వార్తకులకు రూ. 836 కోట్లు లక్ష్యానికి గాను రూ. 358 కోట్లు మంజూరు చేయఫామ్ జరిగిందని బ్యాంకర్లు సమావేశంలో కలెక్టర్ కు తెలియజేసినారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు (%హాం+% ) సభ్యులకు జిల్లాలో 52 శాంతం అలాగే వీధి వ్యాపారులకు 91 శాంతం రుణాలు అందించి రాష్ట్రంలో 6 వ స్థానంలో ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శాఖల రుణాలపై కలెక్టర్ సమీక్షిస్తూ ఇప్పటి వరకు పెండింగ్లో ఉన్న రుణాలను ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి నవంబర్ మసాంతం వరకు పూర్తి చేయాలని సూచించారు. ఎస్బిఐ బ్యాంకులో పెండింగ్ కేసులు ఎక్కువగా ఉన్నాయని ప్రతి ఒక్కరికి రుణాలు అందేలా చూడాలన్నారు. సమావేశానికి హాజరు కాని బ్యాంకర్లు తదుపరి సమావేశంలో హాజరయ్యేటట్లు చర్యలు చేపట్టాలని ఎల్ డిఎం ను ఆదేశించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ అనువర్ల్పీ -ప్లాన్ కు సంబందించిన ప్రొటెన్షియల్ లింకుడ్ క్రెడిట్ ప్లాన్ 2022-23 అను పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించినారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, ఎల్ డిఎం డి ఆర్ డి ఓ కృష్ణన్, జిల్లా వ్యవసాయం శాఖ అధికారి గోపాల్, ఉద్యాన వన శాఖ అధికారి చక్రపాణి, పూర్ణిమ ఎల్ డి ఓ ఆర్ బి ఐ శిరి శర్మ డి డి యం నాబార్డ్ బాలసుబ్రహ్మణ్యం ఆక్సిస్ బ్యాంకు హెడ్, సయ్యద్ యూసఫ్, ఆర్ ఎం తెలంగాణ గ్రామీణ బ్యాంకు లతో పాటు సంబంధిత సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన జడ్పీ చైర్ పర్సన్ వసంత, ఎమ్మెల్యే రమేష్



జగిత్యాల, అక్టోబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా మేడిపెల్లి మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థావన చేసిన అనంతరం మండలనికి చెందిన 42 మంది ఆడపడుచులకు కళ్యాణలక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 42,04,872 లక్షల రూపాయల విలువగల చెక్కులను పి.ఎన్.ఆర్ గార్డెన్ లో వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబుతో కలిసి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేశ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి జడ్పీ వైస్ చైర్మన్ హరిచారన్ రావు గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర శేఖర్ గౌడ్ ఎంపీపీ ఉమాదేవి జిల్లా రైతు బంధు సభ్యులు శ్రీపాల్ రెడ్డి సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ మండల కమిటీ ఎన్నిక

యాదాద్రి అక్టోబర్ 29 వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్లో అఖిల భారత యువజన సమాఖ్య 4 వ మండల మహాసభ ఏఐవైఎఫ్ జిల్లా కో కన్వీనర్ ఎల్లంకి మహేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.మండల కమిటీ ఎన్నిక ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ పేరబోయిన మహేందర్ సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.మండల అధ్యక్షులుగా ఏర్ర కిరణ్ ప్రధాన కార్యదర్శిగా సుద్దాల సాయికుమార్ కార్యవర్గ సభ్యులు సలిగంజి ప్రదీప్ కుమార్,పాక మహేష్,నార్కట్ పల్లి మత్స్యగిరి,రచ్చ రవిరాజు,మారోజు నర్సింహ్మా చారి,మామిడికాయల నరేష్,ఎస్ డి షమీల్,ఎల్లంకి చంద్రశేఖర్ లు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



యాదాద్రి అక్టోబర్ 29 వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి ప్రజలు చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ఎర్ర శివ రాజు అన్నారు.మండల కేంద్రంలోని బీసీ కాలనీలో గల అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఎఫ్ఐఆర్, న్యాయ సహాయం, న్యాయస్థానం సంఘటిత మధ్యవర్తిత్వం,రాజీ పథక సంఘ కార్యక్రమం,ర్యాగింగ్ నిషేధ చట్టం,రాజ్యాంగ హక్కులు వాటి అమలుపై స్థానిక సర్పంచ్ బోల్లా లలిత శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చట్టాలపై పౌరులకు అవగాహన కార్యక్రమాలు కల్పిస్తుందని,వీటిని పౌరులు ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు.ఇటీవల మండల కేంద్రంలో చట్టాలపై అవగాహన సదస్సులో జడ్జి కలిదిండి తులసి దుర్గా రాణి అవగాహన కల్పించారని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు శీలం స్వామి, గాజుల జయంతి, అంగన్వాడీ టీచర్ బాల విజయ,ఆశా వర్కర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## టి.ఆర్ నగర్ లో ఎనిమల్ కేర్ సెంటర్ ఏర్పాటు



జగిత్యాల, అక్టోబర్, 29 (ప్రజాపాలన ప్రతినిధి): అక్టోబర్ మాసము కౌన్సిల్ సమావేశము చైర్ పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్ అధ్యక్షతన పట్టణ ప్రజలకు కుక్కలు మరియు ఇతర జంతువుల వలన ప్రజారోగ్యమునకు ఇబ్బంది కలుగుచున్న దృష్ట్యా ప్రభుత్వ ఆదేశముల ప్రకారం ప్రతి జిల్లా కేంద్రములో ఎనిమల్ కేర్ సెంటర్ ఏర్పాటు చేయుటకు ఆదేశించిన ప్రకారము జిల్లా కేంద్రములో టి.అర్ నగర్ లో ఎనిమల్ కేర్ సెంటర్ నెలకొల్పి విధి కుక్కలకు స్టెరిలైజేషన్ చేయుటకుగాను మరియు సంరంక్షించుటకుగాను పట్టణ ప్రగతి నిధుల నుండి రూ.లు 30.00 లక్షలు మంజూరు చేయుటకు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవముగా తీర్మానించినారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో కరోన ఉదృతముగా వ్యాప్తి చెందుతున్న దృష్ట్యా ప్రజల ఆరోగ్యమే ముఖ్యముగా జగిత్యాల పట్టణములో ప్రతి వార్డుకు వ్యాక్సినేషన్ సెంటర్ ఏర్పాటు చేసిన ప్రకారము వార్డు సభ్యులు అందరు వార్డులోని ప్రజలందరికీ వ్యాక్సినేషన్ చేయించుకొనుటకు అవగాహనా కల్పించాలని కోరినారు. కౌన్సిల్ సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించుటకు సంబందిత అధికారులకు ఆదేశించారు. ఈ కౌన్సిల్ సమావేశము యందు కమిషనర్ స్వరూప రాణి, వైస్ చేర్మెన్ గోలి శ్రినివాస్, కౌన్సిలర్లు, కొ-ఆప్షన్ సభ్యులు మరియు అన్ని విభాగాల అధికారులు పాల్గొనడం జరిగినది.




ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 30, అక్టోబరు 2021

## 'ఉన్నతవిద్య'లో 'అమ్మ' భాషకు పెద్దపీట

తెలంగాణ తెలుగు మాగాణం. తెలుగుసాహిత్యాన్ని సుసంపన్నం చేసిన శతకం, చారిత్రక కావ్యం, ఉదాహరణ కావ్యం, అచ్చతెలుగు కావ్యం లాంటి ఎన్నోప్రక్రియలకు తెలంగాణా ప్రాంత కవులే నారుపోసి నీరుపోశారు. వందసంవత్సరాలక్రితమే శేషాద్రి రమణ కవులు కాలికి బలపం కట్టుకొని తెలంగాణా ప్రాంతమంతా పర్యటించి అపురూపమైన వ్మాయ విశేషాలను, అమూల్యమైన సాహిత్య సమాచారాన్ని రాశిపోశారు. 'నిజాము రాష్ట్రమున పరిశుద్ధమగు ఆంధ్రభాషా స్వరూపము ద్యోతకమగు తావులు కలవు' అని వేయికన్నులతో పరిశీలించి ప్రకటించారు. 'నిజాం రాష్ట్ర ప్రశంస' కావ్యంతో తెలంగాణ చారిత్రక వైశిష్ట్యానికి నీరాజనాలు పలికారు. తెలుగుదేశ చరిత్రకు తెలంగాణా విత్తనమని కొమర్రాజు లక్ష్మణరావు పంతులు పరిశోధనాత్మక దృష్టితో నిర్ధారించాడు. 'అచ్చతెనుంగు కబ్బమున కాదిపదంబయి పోల్చు భాగ్యమున్ హెచ్చుగా గన్న దేశమని' ఆంధ్రప్రాంత కవి ఆదిపూడి సోమనాథరావు, తెలంగాణాను అభివర్ణించాడు. 'తెలుగు బిబ్బోకవతి పేరు నిలుపుచున్న సరసులున్న ప్రదేశమని, 'ఉరుదు శారద ఊరేగు ధరణి' యని మహాకవి జాషువా తెలంగాణాను ప్రస్తుతించాడు. 'ప్రాణంబైనది తెల్గుగడ్డకు ధరాప్రాలంబమౌనీ తెలంగాణము, విన్నాణంబైన కవిత్వసంపదలకు' కేంద్రబిందువని ఇంద్రగంటి హనుమత్‌శాస్త్రి ఈ ప్రాంత సారస్వత వైభవప్రాభవాలను కీర్తించాడు. ఎన్నో మంచి తెలుగు పదాలు నైజామాంధ్రలో, రాయలసీమలో సజీవంగా ఉన్నాయని జమ్మలమడుగు మాధవశర్మ చాటిచెప్పాడు. వీరోచిత పోరాటాలకు పురుడుపోసిన తెలంగాణా ప్రాంతలో తెలుగు నవనవోన్మేషంగా వర్ధిల్లిన ముచ్చట చరిత్ర ఎప్పటికీ మరిచిపోదు. 1948లోనే ఉస్మానియా విశ్వవిద్యాలయం డిగ్రీ విద్యార్థులకు తొలిసారిగా ద్వితీయభాషగా తెలుగును ప్రవేశపెట్టి భాషాభివృద్ధికి బాసటగా నిలిచింది. భాష నేల వంటిది. మిగతా శాస్త్రాలు విత్తనాల వంటివి. నేల కలకాలం సారవంతంగా ఉంటేనే మిగతాశాస్త్రాలు పుష్పించి, వికసించి ఫలిస్తాయి. భాషా సాహిత్యాల ఎరుకతోనే విద్యార్థులు ఉత్తమపౌరులుగా ఎదగుతారు. పౌరుల నైతిక అభివృద్ధే నిజమైన అభివృద్ధి అని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వ్యాఖ్యానించారు. ఈ నైతిక ప్రగతి మౌలికంగా భాషా సాహిత్యాల ఎరుక వల్ల సాధ్యమవుతుంది. మన సాహిత్య, సాంస్కృతిక మూలాలను, సత్సంప్రదాయ విలువలను, నాగరికత అడుగుజాడలను చారిత్రక స్థితిగతులను అర్థం చేసుకోవడానికి, అభివ్యక్తి నైపుణ్యాలను, నాయకత్వ లక్షణాలను, జీవన సంస్కారాన్ని సమకూర్చుకోడానికి విద్యార్థులకు భాష ఒక ప్రధాన వాహికగా ఉపకరిస్తుంది. భాష మీద పట్టు ఉండటం వల్లనే పివి నరసింహరావు, అటల్ బిహారీ వాజపేయి, ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు లాంటివారు మహానాయకులుగా ఎదిగారు. వారి వక్తృత్వ గరిమకు భాషాధ్యయనం ఎంతగానో దోహదపడింది. తెలుగు భాషమీద, గ్రామీణ యాస మీద అభినివేశం ఉండటం వల్ల రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చతుర వచోనిధిగా జాతీయస్థాయిలో ప్రఖ్యాతి పొందారు. భాషలోని పలుకుబడులను, సామెతలను సందర్భానుసారంగా ఉటంకించటం మూలంగా ఆయన ఉపన్యాస శైలి ఆగర్భ శత్రువులను కూడా ఆకట్టుకుంటుంది. భాషాసాహిత్యాల సోయి వ్యక్తిత్వవికాసంతో పాటు నాయకత్వ లక్షణాలను కూడా సమకూరుస్తుంది. భాషా ప్రయోజనాలను నిరంతరం విద్యా ప్రణాళికకు అనుసంధానం చేస్తే విద్యార్థుల్లో విజ్ఞానం విస్తరిస్తుంది. వారిలో మానసిక పరిపక్వత ఇనుమడిస్తుంది. ఈ సమున్నత సంకల్పంతో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అపూర్వ విద్యాసంస్కరణకు శ్రీకారం చుట్టింది. ఉన్నత విద్యామండలి భారతదేశంలోనే మొదటిసారిగా డిగ్రీ తృతీయ సంవత్సరంలో కూడా తెలుగును ద్వితీయభాషగా ఈ విద్యాసంవత్సరం నుంచి ప్రవేశపెట్టింది. మన విద్యారంగంలో ఇది చరిత్రాత్మక శుభపరిణామం. డిగ్రీ ప్రథమ, ద్వితీయ సంవత్సరము తెలుగు పాఠ్యగ్రంథాల కంటే విలక్షణంగా, విద్యార్థి సర్వతోముఖ వికాసకేంద్రంగా తృతీయ సంవత్సరం పాఠ్యపుస్తకాన్ని సాహితీదుందుభి పేరుతో పాఠ్యప్రణాళిక సంఘం రూపొందించింది. జర్నలిజం మౌలిక అంశాలు, ఉపన్యాసకళ, పుస్తకసమీక్ష, ఇంటర్వ్యూ నైపుణ్యాలు వంటి సరికొత్త అధ్యాయాలను సంపాదకులు ఈ పాఠ్యపుస్తకంలో పొందుపరిచారు. విద్యార్థులు పాత్రికేయులుగా, కవులుగా, రచయితలుగా, వక్తలుగా, వ్యాఖ్యాతలుగా స్థిరపడటానికి అవసరమైన నైపుణ్యాలను అందిపుచ్చుకునే విధంగా ఈ పాఠ్యాంశాలుండటం సాహితీదుందుభి ప్రత్యేకత. ఇబ్బడిముబ్బడిగా విజృంభిస్తున్న దృశ్యశ్రవణ మాధ్యమాల ప్రభంజనంలో లుక్ కల్చర్ పెరిగి బుక్ కల్చర్ కొడిగట్టిపోతుంది. అధ్యయన ఆవశ్యకతను, తద్వారా కలిగే శాశ్వత ప్రయోజనాలను విశ్లేషణాత్మకంగా వివరించే పాఠ్యాంశాలు విద్యార్థులకు ఉపకరిస్తాయి. %ఎవ ఖఅఎ శ్రీ టశీతీస్త్రవ్. ఎముష్ట్ర ఎవ ఖఅఎ × తీవఎవఎ–ఎవతీ. ×అజశీశ్రీజవ ఎవ ఖఅఎ × శ్రీముతీఅ%" అని బెంజిమన్ ఫ్రాంక్లిన్ అన్నట్లుగా తరగతిగదిలో నేర్చుకున్న జ్ఞానాన్ని క్షేత్రస్థాయి అనుభవాలతో పుటం పెట్టుకోవడం వల్ల ఆయా అంశాలపట్ల విద్యార్థులకు పరిపూర్ణ అవగాహన ఏర్పడుతుంది. ఇందుకు అవసరమైన స్టడీ ప్రాజెక్ట్ తీరుతెన్నులను కూడా ఈ పుస్తకంలో వివరించారు. దుందుభి అంటే నాంది అనే అర్థం కూడా ఉంది . సాహితీ దుందుభి ద్వారా డిగ్రీ తెలుగు పాఠ్యప్రణాళికలో గుణాత్మకమైన మార్పుకు నాందిప్రస్తావన జరిగింది. ఈ పాఠ్యాంశాలను మరింత ప్రభావశీలమైన బోధనాపద్ధతుల ద్వారా నవీన బోధనా పరికరాల ద్వారా విద్యార్థులకు చేరవేయటంలో తెలుగు అధ్యాపకులు బాధ్యతాయుతమైన పాత్రను పోషించవలసిన అవసరముంది. సహజంగానే పాఠ్యాంశాలకు కొన్ని పరిమితులుంటాయి. ఈ పరిమితులను అధిగమించి, అధ్యాపకులు ఆయా పాఠ్యభాగాలకు సంబంధించిన బహుముఖీనమైన జ్ఞాన సమాచారాన్ని మెరుగైన బోధనాపద్ధతుల ద్వారా విద్యార్థులకు బోధించాలి. ఇందుకోసం విద్యావిషయక మేధోమథనం జరగాలి. సృజనాత్మకమైన బోధనాప్రమాణాల గురించి, నైపుణ్యాల గురించి చర్చ జరగాలి.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ హిందూ, ఇస్లాం, క్రైస్తవ మతాలను కాదని బౌద్ధాన్ని ఎందుకు స్వీకరించారు?

05.02.1938న షోలాపూర్‌లోని భారతీయ క్రైస్తవులను ఉద్దేశించి చేసిన ప్రసంగం సారాంశం 'జనతా', జ్ఞానోదయలో ప్రచురించబడింది. జనవరి 1938 లో షోలాపూర్‌లో క్రైస్తవులతో మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బుద్ధుడు మరియు క్రీస్తు అనే ఇద్దరు వ్యక్తులు మాత్రమే అతడిని ఆకర్షించగలిగారని తులనాత్మక మతం అధ్యయనం ద్వారా చెప్పగలనని ప్రకటించారు. ఇక్కడ డాక్టర్ అంబేద్కర్ ప్రసంగంలోని కొన్ని భాగాలు ఉన్నాయి. మిషనరీలు అంటరానివారిని క్రైస్తవ మతంలోకి మార్చినప్పుడు తమ కర్తవ్యాన్ని పూర్తి చేసినట్లు భావిస్తారు. వారు తమ రాజకీయ హక్కులను చూసుకోరు. క్రైస్తవులలో ఇది పెద్ద తప్పు అని నేను భావిస్తున్నాను ఎందుకంటే వారు ఇప్పటివరకు రాజకీయాల్లోకి రాలేదు. రాజకీయ మద్దతు లేకుండా ఏ సంస్థ అయినా మనుగడ సాగించడం కష్టం. మేము, అంటరానివారు, అజ్ఞానులు మరియు నిరక్షరాస్యులు అయినప్పటికీ, మేము ఉద్యమంలో ఉన్నాము. అందుకే శాసనసభలో మాకు 15 సీట్లు ఉన్నాయి. విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు పొందుతున్నారు, ప్రభుత్వ హాస్టళ్లు ఉన్నాయి. క్రైస్తవ విద్యార్థుల పరిస్థితి అలా ఉండదు. అంటరాని విద్యార్థి స్కాలర్‌షిప్ పొందినట్లయితే, అతని స్కాలర్‌షిప్ నిలిపివేయబడుతుంది, అయితే అతని ఆర్థిక స్థితి అలాగే ఉంటుంది. మీరు రాజకీయాల్లో ఉంటే, విషయాలు వ్యతిరేకించబడి ఉండేవి. "మీ సమాజంలో విద్యావంతులైన వందలాది మంది బాలురు మరియు బాలికలు మెట్రిక్యులేట్ చదివారు. చదువుకోని అంటరానివారిలా కాకుండా, ఈ అన్యాయానికి వ్యతిరేకంగా దళిత క్రైస్తవులు ఆందోళన చేయడంలేదు. ఒకవేళ ఎవరైనా అమ్మాయి నర్సుగా మారినా లేదా ఏ అబ్బాయి అయినా టీచర్‌గా మారినట్లయితే వారు తమ సొంత వ్యవహారాల్లో పాలుపంచుకుంటారు కాని వారు ప్రజా వ్యవహారాల్లో పాలుపంచుకోరు. గుమాస్తాలు, అధికారులు కూడా తమ పనిలో నిమగ్నమై సామాజిక అన్యాయాన్ని పట్టించుకోరు. క్రైస్తవ సమాజంలో ఎంతమంది విద్యావంతులు, జిల్లా న్యాయమూర్తులు లేదా న్యాయాధికారులు ఉన్నారు? నేను మీకు చెప్తున్నాను, రాజకీయాల పట్ల మీ నిర్లక్ష్యం కారణంగా మీ హక్కుల కోసం పోరాటం గురించి మాట్లాడటానికి ఎవరూ లేరు.

బాబాసాహెబ్ హిందూ మతాన్ని త్యజించినప్పటికీ, అతనికి ఇస్లాం మరియు క్రైస్తవ మతం పట్ల ప్రత్యేక అభిమానం లేదు మరియు వారి లోపాలను వెంటనే ఎత్తి చూపారు.

బాబాసాహెబ్‌ను అతని రచనల నుండి ప్రజలు మరచిపోయే ప్రధాన విషయం ఏమిటంటే, అతను ఒక స్థూల జాతీయ వాది మరియు నిజానికి భారతదేశాన్ని ఒక ప్రాచీన అస్తిత్వంగా విశ్వసించేవాడు. సాధారణ అబ్రహాం మతాలైన క్రైస్తవం మరియు ఇస్లాం మతంలో లౌకికవాదం మరియు సోదరభావాన్ని కలిగి లేవు, ఎందుకంటే వారు అబ్రహాం సంతానం కాని అనుచరులను తమ తోటి బంధువులుగా పరిగణించలేదు. అబ్రహాం కాని సహచరులు పాలించే దేశాన్ని తమ స్వంత దేశంగా పరిగణించరు. క్రైస్తవ మతం కోసం, వారు సమానత్వాన్ని ప్రబోధించినప్పటికీ, రాజకీయ వాతావరణంలో అది వ్యర్థమని, క్రైస్తవ మతం ఏదైనా సామాజిక ఉద్యమాన్ని ప్రభావితం చేయడానికి అసంబద్ధం కాదని డాక్టర్ అంబేద్కర్ తన వైఖరిని స్పష్టంగా చెప్పాడు. మిషనరీలు సమానత్వం పేరుతో మతమార్పిడుల గురించి ఆలోచించి, ఒక వ్యక్తిని అపరాధం నుండి రక్షించినట్లు భావించి వదిలివేస్తారు. హిందూ మతం ప్రజలను కులతత్వంతో ఏవిధంగా విడదీస్తుందో, క్రైస్తవ, ఇస్లాం అర్యమతాలన్ని, అనార్య మతస్థులను విడదీస్తుంది.

ఫూలే థామస్ ఫెయిన్ రాసిన పుస్తకాలతో పాటు ది రైట్స్ ఆఫ్ మ్యాన్ అనే పుస్తకం ద్వారా, ప్రభావితమయ్యారు. ఆ పుస్తకపఠనం తర్వాతనే క్రైస్తవ మతం స్వీకరించ కూడదని, బాబాసాహెబ్ అంబేద్కర్ గురువైన మహాత్మ జ్యోతిరావు పూలే నిర్ణయం తీసుకున్నారు. సామాజిక దురాచారాలను ఎదుర్కోవడానికి ఏకైక పరిష్కారం మహిళలు మరియు అట్టడుగు కులాల సభ్యులకు జ్ఞానోదయం అని విశ్వసించారు.

హిందూ కులవ్యవస్థలోని వివిధ కులాల వారు ఇస్లాం క్రైస్తవం స్వీకరించిన కూడ కుల మూలాలు వదలడం లేదు.

మహమ్మద్ ప్రవక్త యొక్క అత్యంత సన్నిహిత సహచరుడు అబూ బకర్ని అనుసరించిన వారు సున్నీలుగా, ప్రవక్త యొక్క బంధువు మరియు అల్లుడు అలీని అనుసరించిన వారు షియాలుగా విభజించుకున్నారు.

లిఅష్రాఫ్ ఇస్లాం సమూహం నాలుగు ఉప సమూహాలుగా విభజించబడింది:

(1) సయ్యద్‌లు ముహమ్మద్ వారసుల హోదా, కుమార్తె ఫైమా–అల్లుడు.

(2) షేక్‌లు: చీఫ్ ఆఫ్ అరబిక్. ప్రధానంగా అరబ్ వారసులు లేదా పర్షియన్ వలసదారులు కానీ కొంతమంది మతం మార్చుకున్న రాజపుత్రులు కూడ.

(3) పష్టున్లు, ఆఫ్ఘనిస్తాన్ మరియు వాయువ్య పాకిస్తాన్‌లోని పాష్టో మాట్లాడే తెగల సభ్యులు

(4) మొఘలులు, మొఘల్ సైన్యంతో భారతదేశంలోకి వచ్చిన టర్కిష్ మూలాలు ఉన్నవారు.

అష్రఫ్ కాని ముస్లిం కులాలు మూడు స్థాయిలలో ఉన్నాయి: ఆదిపత్య హిందూ కులాల నుండి, ముఖ్యంగా బ్రాహ్మణ, రాజ్‌పుత్‌ల నుండి మారిన వారు, షేక్ కులాలలో కలిసిపోలేదు. జూలాస్ వంటి చేతివృత్తుల కుల సమూహాలు, వాస్తవానికి నేత కార్మికులు, మరియు అత్యల్పంగా, మార్చబడిన అంటరానివారు, వారు తమ పాత వృత్తులను కొనసాగించారు.

భారత్, పాకిస్తాన్ మరియు బంగ్లాదేశ్‌తో సహా దక్షిణ ఆసియాలోని ముస్లిం సంఘాలు మతపరమైన వర్గీకరణ వ్యవస్థను వర్తింపజేస్తాయి. [1] విదేశీ విజేతలు అష్రాఫ్

[2] అజ్లాఫ్: స్థానిక మతమార్పిడులలో భారతీయ కుల వ్యవస్థ కొనసాగింపు మధ్య జాతి విభజన ఫలితంగా ఇది అభివృద్ధి చెందింది.

[3 ] అష్రఫ్‌లు కాని వారు హిందూ మతం నుండి మారారు.

[4] పస్మాండాలలో అజ్లాఫ్ మరియు అర్జల్ ముస్లింలు ఉన్నారు. వృత్తి ద్వారా కూడా నిర్వచించబడ్డారు.

[5]బిరాదరి వ్యవస్థ అనేది పాకిస్తాన్‌లో సామాజిక స్తరీకరణ ఎలా వ్యక్తమవుతుందో, అలాగే కొంతవరకు భారతదేశంలో కూడా ఉంటుంది.

[6] అష్రఫిజం, సయ్యదిజం, జాటిజం, షరీఫిజం, బిరదరిజం మరియు క్వామ్ వ్యవస్థ దక్షిణాసియాలోని ముస్లింలలో కుల వ్యవస్థ యొక్క అంశాలు.

[7] "పాక్" స్వచ్ఛమైన,శుభ్రమైన మరియు "నాపాక్" మతపరంగా అపవిత్రమైన, అపరిశుభ్రమైన,కలుషితమైనవి, అవిశ్వాసులను సూచించడానికి కూడా ఉపయోగిస్తారు.

[8] దక్షిణ ఆసియా ముస్లింలలో కనుగొనబడింది.

[9] దక్షిణాసియా ముస్లిం కుల వ్యవస్థలో ఖండన్ రాజవంశం, నాసాబ్ రక్త సంబంధాలు.

హైందవంలో బ్రాహ్మణులు ఇస్లాంలో భట్ ముస్లింలుగా, క్షత్రియులు ఖాన్లు పఠాన్లుగా, రజకులు దోభీ ముస్లింగా, దేవాంగులు దూదేకుల నూర్ బాషీయులుగా, కసాయిలు -ఖురేషీలు నేతపనివారు అన్సారీలుగా, అత్తరోళ్ళు అత్తర సాయిబులుగా, కటికలోళ్ళు, కటిక సాయిబులుగా, షెడ్యూల్ కులాలలోని రెల్లి కులం వాళ్లు హలాల్ కోర్గా, లాల్ బేగిగా, కంసాలీలు సోనారులుగా, షెడ్యూల్ తెగలవారు రామ్ జానీలుగా ఉదాహరణలుగా చెప్పవచ్చు.

ఇస్లాం, క్రైస్తవంలో కులభావన ఎంత ఘాటుగా, లోతుగా, పటిష్టంగా ఉంటుందో కుల వ్యతిరేక భావన కనీస స్థాయిలో కూడా ఉండదు.లి

లిషెడ్యూల్ కులాల్లోని మాల, మాదిగలకు లూథరన్, బాప్టిస్ట్ చర్చీలుగా విడిపోయినప్పుడు బీసీలకు, ఆధిపత్య కులాలకు కులాల చర్చీలు ఎందుకు ఉండకూడదు? కేరళలో సవర్ణులకు అవర్ణులకు ఒకే చర్చిలో, ఒకవైపు సవర్ణులు మరొకవైపు అవర్ణులు కూర్చొని ప్రార్ధనలు నిర్వహించడం లేదా? క్రైస్తవులకు, ఇస్లాం సోదరులకు కులం లేదు అనడం ఒక పెద్ద నాటకం. సిక్కులు, బౌద్ధులు సామాజిక పోరాటాలు చేస్తున్నట్లు ముస్లిమ్స్ క్రైస్తవులు పెద్ద ఎత్తున సామాజిక పోరాటాలు చేయడం లేకపోవడం వల్లనే సామాజిక మార్పు సాధ్యం కావడంలేదు. వాస్తవాలు గ్రహిస్తేనే, విజయవంతమైన పోరాటాలు చేయగలుగుతాం.

జై భీమ్! జై మూలనివాసి!! జై భారత్!!!

**బేతాళ సుదర్శనం,**
**ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా,లి ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్.**

## బంగ్లా హిందువులకు బాసట!

బంగ్లాదేశ్‌లో హిందువులు పూజలు చేసుకోవడం నేరం అయిపోయింది. దుర్గామాతను ప్రతిష్టించి కొలిచే నవరాత్రులు కాలరాత్రులుగా మారాయి. అలంకరించిన మండపాలను, హిందువుల ఇళ్లను కూల్చివేసి, కాల్చివేస్తున్నాయి అక్కడి మతఛాందస శక్తులు. అత్యాచారాలు, హత్యలు సాగుతున్నాయి. ఇంత జరుగుతున్నా మానవ హక్కుల సంఘాలు నోరువిప్పడం లేదు. హిందూమైనారిటీల హక్కులు, అవస్థలు ఎవరికీ పట్టడం లేదు. బంగ్లాదేశ్‌లోని 22 జిల్లాలలో ఇళ్ళు, గోదాములు, గడ్డివాములు, పశువులూ మంటల్లో కాలి బూడిదయ్యాయి. ప్రభుత్వం అధికారికంగా చెబుతున్న లెక్కలకు మించి నష్టం వాటిల్లింది. అప్పటికే కొద్దికాలంగా పథకం ప్రకారం హిందూ దేవాలయాలను ధ్వంసం చేయడం, వారి ఆస్తులకు నష్టం చేయడం, దాడులతో భయపెట్టడం వంటివి జరిగాయి. ఇటీవల భారత ప్రధాని నరేంద్రమోదీ బంగ్లాదేశ్‌లో పర్యటించిన సందర్భంగానూ అక్కడి హిందువులపై దాడి జరిగింది. దేవాలయాలను ధ్వంసం చేశారు, కొందరిని హత్య చేశారు. ఖురాన్‌కు అవమానం జరిగినట్లుగా ప్రచారంలోకి వచ్చిన ఒక వీడియో ఆధారంగా అల్లర్లకు దిగటం అరాచకం. నిత్యం ఇలా ఏదో సాకుతో దాడులకు పాల్పడడం ముస్లిం ఛాందసవాదులకు అలవాటుగా మారింది. హిందువుల వ్యాపారాలు దెబ్బతీయడం, దుకాణాలను లూటీ చేయడం, తగలబెట్ట డం పరిపాటి. ఈ ఘోర పరిణామాలు చూసి ప్రముఖ రచయిత్రి తస్లిమా నస్రీన్ చేసిన వ్యాఖ్యలు పరిస్థితి తీవ్రతకు అద్దంపడతాయి. 'అది బంగ్లాదేశ్ కాదు.. జిహాదిస్థాన్.



మదర్సాలలో పిల్లలకు మత విద్వేషం నూరిపోస్తున్నారు. హిందువులను, బౌద్ధులను కనీసం మనుషుల్లాగా చూడటం లేదు. గత ప్రధానమంత్రులలాగానే షేక్ హసీనా కూడా మతాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారు" అని అన్నారామె. బేగంగంజ్ అనే ఒక పట్టణంలో ఇటీవల ఒక శుక్రవారం ప్రార్థనలు ముగిసిన వెంటనే అల్లరిమూకలు మండపంలోకి చొరబడి దుర్గామాత విగ్రహాన్ని ధ్వంసం చేసి, ఆలయ కమిటీ సభ్యుడిని కత్తులతో పొడిచి హత్య చేశారు, అక్కడే ఉన్న కొంతమంది భక్తులను చంపేసి పక్కన ఉన్న చెరువులో పడవేశారు. బంగ్లాదేశ్ ప్రభుత్వం ఈ మారణహోమాన్ని ఆపాల్సిందిపోయి చోద్యం చూస్తూ ఉండిపోయింది. వాస్తవానికి 1947లో భారతదేశం మత ప్రాతిపదికన రెండుగా విడిపోయినప్పటినుంచి ఇటు పాకిస్తాన్, అటు బంగ్లాదేశ్‌లో ఉన్న హిందువుల పరిస్థితి దయనీయంగా మారిపోయింది. వారి జీవన హక్కులను అల్లరిమూకలు అన్యాయంగా, అకారణంగా కాలరాస్తున్నాయి. 1947–1950 మధ్యలో బంగ్లాదేశ్ ప్రాంతంలో అధికారిక అంచనాల ప్రకారం 20లక్షలమంది హిందువులు హత్యకు గురయ్యారు. యాభైలక్షలమంది హిందూ శరణార్థులు తమ ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని భారతదేశంలో తలదాచుకున్నారు. 1964–1971లో సైతం బంగ్లాదేశ్ ప్రాంతంలో అల్ప సంఖ్యాకులైన హిందువులపై మారణకాండ సాగింది. 1971 యుద్ధ సమయంలో లక్షలమంది హిందూ మహిళలు, పిల్లలు చంపబడ్డారు. పాకిస్థాన్ సైనికుల అఘాయిత్యాలకు, అత్యాచారాలకు గురై వేలాదిమంది ప్రాణాలను కోల్పోయారు. దురదృష్టం ఏమిటంటే, బంగ్లాదేశ్ వేరుపడిన తరువాత కూడా అక్కడి అల్పసంఖ్యాక హిందువులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. దేశ విభజన కాలంలో పాకిస్తాన్, తూర్పు పాకిస్తాన్ (నేటి బంగ్లాదేశ్)లలో అధికసంఖ్యలో ఉన్నటువంటి హిందువులు నేడు అల్ప సంఖ్యాకులై జీవచ్ఛవాలుగా బతుకుతున్నారు. మతఛాందసమూకల చేతిలో నరకం అనుభవిస్తున్నారు. దాడులు ఇలాగే కొనసాగితే పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో 8 శాతంగా ఉన్న హిందువుల మనుగడ ప్రశ్నార్థకమే! 2050 నాటికి ఈ 8 శాతం సున్నాకి చేరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న మారణహోమంపై విశ్వహిందూ పరిషత్ ఆందోళన వ్యక్తం చేసింది. హిందువులపై దాడులను నిలువరించాలనీ, ఈ ఘటనపై అంతర్జాతీయ స్థాయి పరిశీలనాకమిటీ, నిజ నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేయాలని పేర్కొంది. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న ఉగ్రదాడులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి మానవ హక్కులను కాపాడవలసిందిగా ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషన్‌ను విహెచ్‌పి కోరింది. హిందువుల ఆస్తుల విధ్వంసానికి పాల్పడుతున్న ఉగ్రవాదులను గుర్తించి చట్టం ప్రకారం శిక్షించి, బంగ్లాదేశీ హిందువుల జీవన హక్కును కాపాడాలని కోరుతోంది. హిందువులపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను ప్రతి మానవతావాది కులమతాలకు అతీతంగా ఖండించాలి. ఓటు బ్యాంకు రాజకీయాలకు తావు లేకుండా మత స్వేచ్ఛను గౌరవించాలి.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

## ఫిరంగి కాలువ కబ్జాకు గురి



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 29ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మున్సిపల్ చిన్న చెరువు శిక్కం భూమిలో చెత్తాచెదారం, ఒండ్రు మట్టి తో పేరుకుపోయి ఉన్న స్థలాన్ని ఇబ్రహీంపట్నం పార్క్ గా ఏర్పాటు చేయడం విశేషం. ఇరిగేషన్ అధికారులకు తెలియకుండానే ఈ కార్యక్రమాలు నడుస్తున్నాయని తేదేపా రాష్ట్ర అధ్యక్షుడు బక్కని నర్సింహులు సందర్శించి మాట్లాడుతూ. ఇబ్రహీంపట్నం 20 కోట్లతో అభివృద్ధి చేస్తానని ఇంతవరకు అభివృద్ధి ఎక్కడ నోచుకోలేదని ఆయన అన్నారు. తెలంగాణ ఫిరంగి నాలా 60 పిట్ల తో ఉన్న నాల కాలువ కబ్జాలకు గురయి అయ్యిందని తెలిసిందే తెలుగుదేశం బృందం చందన వెల్లి నందుల కత్వ ఫిరంగి కాలువ సందర్శించడం జరిగింది. ఇబ్రహీంపట్నం చెరువు కబ్జా లకు గురి కాకుండా ఉంచాలని ఆయన తెలిపారు. భువనగిరి పార్లమెంట్ అధ్యక్షుడు కె.వి కృష్ణమా చారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరిఫ్, రాష్ట్ర ఆర్గనైజర్ మంకు ఇందిరా, కల్పన జలమో ని రవీందర్ రాష్ట్ర కార్యదర్శి. మంచాల మండల్ అధ్యక్షుడు చక్రపాణి, మెట్టు దామోదర్ , కాసోజు వీరాచారి, రాష్ట్ర నాయకులు. కప్పరి అంజయ్య, జిల్లా నాయకులు, పెరిక మూర్తి.శేఖర్ రావు , దూసరి చెన్నయ్య గోపాల్, రాజేష్. తదితరులు పాల్గొన్నారు.

## గోవిందాపురం ఎల్ గ్రామంలో వ్యాక్సినేషన్ ప్రక్రియ



బోనకల్, అక్టోబర్ 29 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో వాక్సిన్ వేపించుకున్న మాజీ జెడ్పిటిసి,ఎంపీపీ కొమ్ము.శ్రీనివాసరావు కరోనా ఉధృతి తీవ్రం గా ఉన్నందున అందరూ వాక్సిన్ వేపించుకోవాలని అన్నారు.ఇప్పటికే చైనా,రష్యా,అమెరికా లాంటి దేశాలలో ప్రజలను వణికిస్తోంది అని ఈ తీవ్రత మన దేశం లో కూడా వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ జాగ్రత్త లు తీసుకుంటూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఏఎన్ఎం నవనీత, గ్రామపంచాయతీ సెక్రెటరీ నర్సింహారావు,ఆశ వర్కర్ లు ఇరుగు.శిరోమణి,కొరివి అంజలి,ఏసుపోగు,ప్రకాశం,మంద, వేంకయ్యా,మంద వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రికార్డులు సృష్టిస్తున్న ధరణి

(మొదటి పేజీ తరువాయి)

అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు మార్చుకునే సామర్థ్యం ధరణి యొక్క ప్రత్యేకత. ఎప్పటికప్పుడు, స్టేక్ హోల్డర్ ల నుండి సలహాలు, సూచనలకు అనుగుణంగా సరికొత్త లావాదేవీల మాడ్యూల్స్ జోడిరచబడ్డాయి. వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కరించడానికి కూడా ప్రత్యేక మాడ్యూల్స్ పొందుపరచారు. ప్రస్తుతం ధరణిలో 31 లావాదేవీల మాడ్యూల్స్, 10 ఇన్ఫర్మేషన్ మాడ్యూల్స్ ఉన్నాయి.కాగా, ధరణి ప్రారంభించి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా ధరణి సేవలను విజయవంతంగా అమలు చేస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ నేతృత్వంలోని అధికారుల బృందాన్ని, అన్ని జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అభినందించారు. ధరణి అందిస్తున్న పారదర్శకమైన, అవాంతరాలు లేని సేవలతో పౌరులు, ముఖ్యంగా వ్యవసాయదారులు, రైతులు ఎంతో ప్రయోజనం పొందారని ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. రానున్న నెలల్లో ధరణి పౌరుల సేవలో మరిన్ని విజయాలు సాధిస్తుందని సీఎం విశ్వాసం వ్యక్తం చేశారు. ఇకపోతే.. ధరణిని విజయవంతంగా అమలు చేసినందుకు అధికారులు, జిల్లా కలెక్టర్లు, తహశీల్దార్లకు ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ లెక్కల ప్రకారం ధరణి పురోగతి వివరాలు ఇలా ఉన్నాయి.

ధరణి హిట్‌ల సంఖ్య : 5.17 కోట్లు
ధరణిలో బుక్ చేసిన స్లాట్‌లు : 10,45,878
పూర్తయిన లావాదేవీలు : 10,00,973
విక్రయాలు : 5,02,281
గిఫ్ట్ డీడ్ : 1,58,215
వారసత్వం : 72,085
తనఖా : 58,285
పరిష్కరించబడిన ఫిర్యాదులు : 5.17 లక్షలు
పెండిరగ్ మ్యుటేషన్లు. : 2,07,229
భూమి సంబంధిత విషయాలపై ఫిర్యాదులు : 1,73,718
నిషేధించబడిన జాబితా : 51,794
కోర్ట్ కేసులు, సమాచారం : 24,618

## నేడే హుజురాబాద్ పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

అదనపు భద్రతా సిబ్బందిని పెట్టారు.గత ఎన్నికల్లో 84.42 శాతం పోలింగ్ జరిగింది. ఈసారి అంతకన్నా ఎక్కువే ఓట్లు పోలవుతాయని తెలుస్తోంది. ఎందుకంటే గతంకన్నా 27 వేల మంది ఓటర్లు పెరిగారు. పార్టీలు సైతం పెద్దయెత్తున ప్రచారం చేయడం ఓటింగ్ శాతాన్ని పెంచుతుందనే అంచనాలు ఉన్నాయి. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి శశాంక్ గోయల్.కరోనా నిబంధనలు పాటిస్తూ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంటుంది. ప్రతి ఒక్కరూ మాస్క్ పెట్టుకుని పోలింగ్ కేంద్రానికి రావాలని సూచించారు అధికారులు.



బోనకల్ ,అక్టోబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి: బోనకల్ మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జెడ్ పి టి సి మోదుగ సుధీరు యువజన నాయకుడు ఉమ్మినేని రమేష్ మరియు బద్రు నాయక్ ఎమ్మెల్యే భట్టి విక్రమార్క సాక్షిగా కనుసన్నల్లో రెచ్చగొట్టి ఘర్షణ సృష్టించారని టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు మాజీ మండలాధ్యక్షుడు బంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ గత మూడు నెలలుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీలో కావాలని ఎమ్మెల్యే బట్టి విక్రమార్క తాత్పర్యం చేసుకుంటూ ఆపడమే కాకుండా తిరిగి సభలో రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించారని ఖమ్మం జిల్లా మంత్రి అయినా పువ్వాడ అజయ్ కుమార్ కళ్యాణ లక్ష్మి చెక్కులను వచ్చిన వచ్చినట్టుగా గడవ గడవ తిరుగుతూ అయ్యా కార్పోరేషన్ లో నభ్యులను వెంటబెట్టుకొని ఇస్తున్నారని అంతకంటే ఎమ్మెల్యే బట్టి గొప్ప అని ప్రశ్నించడం జరిగింది నలుగురు ఎమ్మెల్యేలు ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేత ముఖ్యమంత్రిగా ఫీలై కళ్యాణ లక్ష్మి చెక్కులను అవడమే కాకుండా కళ్యాణ లక్ష్మి దరఖాస్తులు మీద సరైన టైంలో సంతకాలు పెట్టకుండా లబ్ధిదారుల లో తెలంగాణ ప్రభుత్వం మీద వ్యతిరేకత భావన రావాలని అని ప్రతిసారి మూడు నెలలకు ఒకసారి చెక్కిలి మీద ముగింపు సమయంలో పంపిణీ చేస్తూ ప్రభుత్వం మీద విమర్శలు చేయటం అలవాటు అయిపోయిందని ని ఎప్పుడైనా కళ్యాణ లక్ష్మి చెక్కులను సరైన సమయంలో లో ఇంతవరకు మహిళలకు ఇవ్వలేదని అధికారులు కూడా ఎమ్మెల్యే గులాంగిరి చేయటం మానుకోవాలనికొన్ని కళ్యాణ లక్ష్మి చెక్కులను గ్రామాలలో ప్రజాప్రతినిధుల ప్రమేయం లేకుండా వీఆర్ఏ ద్వారా తాసిల్దార్ వారికి పంపిణీ చేయటం ఏంటని ప్రజాప్రతినిధులకు ఆ గ్రామాల్లో ఎవరికి కళ్యాణ లక్ష్మి చెక్కుల వచ్చాయని చెప్పడం లేదని సరైన పద్ధతి కాదనిఅక్రమ ఇసుక వ్యాపారం చేస్తున్న జడ్పిటిసి సుధీర్ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు హెచ్చరికలు చేయటం సభను గందరగోళ వరచడం లో ముందున్నారని ఆయన కాకుండా ఇసుక అక్రమ రవాణా కాంగ్రెస్ నాయకులు ఉమ్మి నేని రమేష్ తో పాటు మిగతావాళ్లు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పై నీళ్ల బాటిల్ వేయటం ఎంతవరకు సమంజసం అని ఇదంతా కూడా ఎమ్మెల్యే బట్టి కనుసన్నల్లో జరుగుతున్న కాంగ్రెస్ నాయకులను నివారించ కుండా ప్రోత్సహించటం సరైంది కాదని ఎన్ని పిల్లి గంతులేసిన రాబోయే ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని హెచ్చరిక చేస్తున్నాం ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు బుద్ధి తెచ్చుకోవాలని సక్రమమైన పద్ధతిలో ఉండాలని ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తిస్తే సరైన గుణపాఠం చెప్పా వలసి ఉంది అని పేర్కొనడం జరిగింది .ఈ సమావేశంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మోదుగుల నాగేశ్వరావు ,మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ ,సర్పంచులు కొమ్మినేని ఉపేందర్ ,చిలక వెంకటేశ్వర్లు, జెర్రిపోతుల రవి ,పేర బత్తిన శాంతయ్య ,చిరునోముల ఎంపీటీసీ కోట పర్తి హైమావతి, మధిర మార్కెట్ డైరెక్టర్ కొనకంచి నాగరాజు, బోనకల్ ఉప సర్పంచ్ రాఘవ ,మండల ఉపాధ్యక్షులు గాదె నరోత్తం రెడ్డి ,ఇటికాల శ్రీనివాసరావు ,చావా హనుమంతరావు ,వెనిగళ్ళ మురళి ,షేక్ హుస్సేన్ ,పెనుగొండ ఏడుకొండలు, బీసీ సంఘం మండల అధ్యక్షులు మహేష్, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బంధం నాగేశ్వరావు, మైనార్టీ సంఘం అధ్యక్షుడు షేక్ ఇబ్రహీం, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు మూడవ సైదా ,మహిళా సంఘం మండల కార్యదర్శి బోయినపల్లి వెంకట రాజ్యం ,ఎస్సీ సెల్ మండల కార్యదర్శి డేగ బాబు , ఉసికలసురేష్ ,ద్వారా గాని నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవిజ్ఞాన సదస్సుల ద్వారా చట్టాల పై అవగాహన



మంచిర్యాల బ్యూరో, అక్టోబర్29, ప్రజాపాలన: తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు ఆజాది కా అమృత్ మహోత్సవాల్లో బాగంగా న్యాయవిజ్ఞాన సదస్సుల ద్వారా చట్టాల పై ప్రజలకు అవగాహన కల్పస్తున్నారు.ఆజాధికా అమృత్ మహోత్సవం లో భాగంగా శుక్రవారం మందమర్రి మండలం లో ని శాంతినగర్,ఊరు మందమర్రి, మామిడి గూడెం, బురద గూడెం, చేతలపుర్,లంబాడీ తండా, పెద్ద ధర్మారం, మమాడి గూడ, చిన్న ధర్మారం మరియు కాసిపేట మండలం లోని రేకుల గూడెం,గోండు గూడెం, ముత్యంపెట్ గ్రామాలలో చట్టాల గురించి వివరిస్తూ న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించా రు. ప్రతి ఒక్కరు హక్కులు, చట్టాలపై అవగాహన పెంచుకోవడం కోసం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిం స్తున్నట్లు ప్యానల్ న్యాయవా దులు యం. రాజన్న, తాజుద్దీన్ లు పేర్కొ న్నారు. బలహీన వర్గాలు, పేదలు, వృద్ధులు, మహిళలు న్యాయసేవాధికార సంస్థ ద్వారా వారికి లభించే న్యాయ సేవలను ఉపయోగిం చుకోవాలని తెలిపారు. నిరుపేదలైన బాధితులకు న్యాయసేవాధికార సంస్థ (న్యాయ స్తానం) ఎలాంటి రుసుము లేకుండా న్యాయవాదిని నియమిస్తుందని, తద్వారా వారు ఉచితంగా న్యాయం పొందేందుకు అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు. న్యాయస్థానం ముందు పేద, ధనిక తారతమ్యాలు ఉండవని అన్నారు.అదేవిధంగా రాజీ కుదిరించుకున్న కేసులను త్వరితగతిన పూర్తి చేయడం కోసం మూడు మాసాల కు ఒకమారు లోక్ అదాలత్ ద్వారా పరిష్కారాలు చూపించడం జరుగు తుందన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయ వాది ఎ. సత్యనారాయణ మంచిర్యాల మండల న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 29ప్రజాపాలన ప్రతినిధి :రాష్ట్రవ్యాప్తంగా గంజాయి సాగు విరుద్ధమని అనేకసార్లు కెసిఆర్ ప్రభుత్వం షేధించి, గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో పిలుపునిచ్చారు. అదే క్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా మత్తుపదార్థాలను విక్రఇస్తున్న వారిని అదుపులోకి తీసుకోవాలని దుకాణాలను సీజ్ చేయాలని నిబంధనలు ఉన్నందున గుట్కా, పాన్ పరాగ్, డ్రగ్స్, గంజాయి తదితర మత్తుపదార్థాలను విక్రయిస్తున్న పలు వ్యాపార కేంద్రాలపై శుక్రవారం ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదులు ఆధ్వర్యంలో పోలీసులు మూడు బృందాలుగా విడిపోయి తనిఖీలు నిర్వహించడం జరిగింది. మరియు అందులో భాగంగా వాహనాల తనిఖీలు కూడా చేశారు. ఇట్టి నిషేదిత గుట్కా, సిగరెట్, గంజాయి మరియు డ్రగ్స్ సంబందిత పదార్థాలను అమ్మినా, కొనుగోలు చేసినా , దొంగ రవాణా చేసిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకుంటామని, పాన్ షాప్, కిరాణా షాప్ యజమానులకు హెచ్చరించడం జరిగింది.

## న్యాయసేవాధికార సంస్థ



ఖమ్మం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు తల్లాడ లోని క్రీస్తు జ్యోతి కళాశాల ఎదురుగా ఉన్న మైదానంలో ప్రారంభం అవుతుంది. ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి హరేకృష్ణ భూపతి జిల్లా కలెక్టర్ గౌతమ్ మరియు కమిషనర్ ఆఫ్ పోలీస్ విష్ణు వారియర్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో కల్లూరు ఫిట్నెస్పై మళ్లీ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ సూర్యనారాయణ నేతృత్వంలో అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తిచేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు తమ వద్ద నున్న ప్రజా సంక్షేమ పథకాల తో కూడిన పోస్టర్లను ప్రదర్శించి ప్రజల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. కావున ఈ కార్యక్రమాన్ని తల్లాడ మరియు చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా న్యాయ సేవా సంస్థ ప్యానెల్ న్యాయవాది ఇమ్మడి లక్ష్మీనారాయణ కోరారు.

## అధికార వేదికను రాజకీయ పార్టీ వేదికగా మార్చారు:సర్పంచ్ మర్రి తిరుపతిరావు



బోనకల్,అక్టోబర్29 ప్రజా పాలన ప్రతినిధి: స్థానిక బోనకల్ మండల కేంద్రంలో గల రైతు వేదిక నందు శుక్రవారం ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మీ చెక్కల పంపిణీలో ప్రజాజాప్రతినిధులు అధికార వేదికను రాజకీయ వేదిక గా మార్చి,ప్రజల కొరకు ఏర్పాటు చేసిన సభ తెరాస,కాంగ్రెస్ రాజకీయ పార్టీల నాయకుల మధ్య నువ్వు ఎంత అంటే నువ్వు ఎంత అనేలా మారిందని, ప్రజలకు అందాల్సిన పథకాలను పక్కకు నెట్టి,ఘర్షణ వాతావరణం చోటు చేసుకునేలా జరగడాన్ని సీపీఎం పార్టీ తరుపున ఆళ్లపాడు సర్పంచ్ మర్రి తిరుపతి రావు తీవ్రంగా ఖండించారు.ప్రజా సమస్యలు చర్చించాల్సిన వేదిక ఇరు వర్గాల వారి తిట్లకు వేదికగా మార్చడం ఏ మాత్రం హర్షించదగిన విషయం కాదని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పథకాలను ప్రజలకు అందించాల్సిన భాద్యత ఒక ప్రజాప్రతినిధులుగా మనఅందరిపై ఉందని,కానీ పథకాల అమలు విషయంలో ప్రజలను అయోమయంలో పెట్టి పార్టీ వ్యక్తిగత దూషణలతో సమయాన్ని వృధా చేయడం పద్దతి కాదని అన్నారు.ప్రజల సమస్యలపై ,వారికి అందించాల్సిన పథకాల పై సీపీఎం పార్టీ ఎప్పుడు ప్రజల పక్షణా నిలబడుతుందని మీడియా సమావేశంలో అన్నారు.ఈ కార్యక్రమంలో ఆళ్లపాడు సర్పంచ్ మర్రి తిరుపతి రావు,పెద్దబీరవల్లి సర్పంచ్ ఆళ్ల పుల్లమ్మ, మోటమర్రి సర్పంచ్ కేతినేని ఇందు, పెద్దబీరవల్లి ఎంపీటీసీ కర్లకుంట దేవమణి, కెవిపిఎస్ జిల్లా నాయకులు కర్లకుంట నరేష్,సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరాగా నిలుస్తున్న జన్ ధన్ పథకం..

(మొదటి పేజీ తరువాయి)

మందికి ప్రయోజనం చేకూరిందన్నారు. జన్ ధన్‌లో భాగంగా అక్టోబర్ 2021 నాటికి 44 కోట్ల మంది లబ్దిదారులు చేరారని అన్నారు. అట్టడుగు వర్గాల వారికి ఈ జీరో అకౌంట్ సదుపాయం ఎంతగానో మేలు జరిగిందని, దీని ద్వారా ఎన్నో లాభాలు పొందారన్నారు. ఇంతకు ముందు ప్రభుత్వ పథకాలు సామాన్యులకు చేరుతున్నాయా లేదా అనే సందేహాలు కలిగేవని, ప్రస్తుతం సాంకేతికతను ఉపయోగించడం ద్వారా అర్హులైన వారు ప్రభుత్వ ప్రయోజనాలు పొందగలుగుతున్నారని పేర్కొన్నారు. ఇందులో ఎలాంటి అవకతవకలు లేకుండా కేంద్ర ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు.

**బ్యాంకింగ్ సెక్టార్ పరిధిలోకి కోట్లమంది..**

కోట్లాదిమంది దేశ ప్రజలను బ్యాంకింగ్ సెక్టార్ పరిధిలోకి తీసుకొచ్చిన ఒకే ఒక్క వ్యవస్థ ఇది. అప్పటిదాకా బ్యాంకుల గురించి పెద్దగా తెలియని, పరిచయం లేని పేద, దిగువ మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారు కోట్లాదిమంది ఈ పథకం కింద జీరో బ్యాలెన్స్‌తో అకౌంట్లను ఓపెన్ చేసుకున్నారు.

## బాణాసంచాపై సుప్రీంకోర్టు నిషేధం..

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకుంటామని సుప్రీంకోర్టు తెలిపింది. బాణసంచా కాల్చడం వల్ల జరిగే నష్టంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలలు, కళాశాలల వారీగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సుప్రీంకోర్టు పేర్కొంది. సుప్రీం కోర్టు పెట్రోలియం, Exposive భద్రత సంస్థ (పెసో) ఆర్డర్ కట్టుబడి ఒకవేళ ఒక బాణాసంచా కంపెనీ లైసెన్సును రద్దు చేస్తామని హామీ చెప్పారు. కాలుష్యకారక బాణసంచా విక్రయాలు, వినియోగంపై గురువారం అంతకుముందు సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. నిషేధిత బాణసంచాపై నిషేధాన్ని అన్ని రాష్ట్రాలు తప్పనిసరిగా అమలు చేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది. దీంతో పాటు నిషేధిత బాణసంచా విక్రయదారులపై సీబీఐ విచారణకు ఆదేశించవచ్చని కోర్టు పేర్కొంది. బాణాసంచాపై నిషేధం ఏ వర్గానికీ వ్యతిరేకం కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.జస్టిస్ ఎం.ఆర్. షాతోపాటు జస్టిస్ ఎ.ఎస్. సుప్రీంకోర్టు ఆదేశాలను పూర్తిగా పాటించాలని తాము కోరుతున్నామని బోపన్న ధర్మాసనం స్పష్టం చేసింది. బాణసంచా కాల్చడాన్ని నిషేధిస్తూ కోర్టు ఉత్తర్వులు ఏ పండుగకు లేదా ఏదైనా ప్రత్యేక మతానికి వ్యతిరేకం కాదని ధర్మాసనం పేర్కొంది. ప్రజల జీవించే హక్కును కాపాడేందుకే మేం ఇక్కడ కూర్చున్నాం.. కానీ పండుగల పేరుతో ప్రజల జీవితాలతో ఆడుకోవడం ఎవరికీ సాధ్యం కాదు అంటూ పేర్కొన్నారు.బాణాసంచా అమ్మకాలపై నిషేధాన్ని ఉల్లంఘించారనే వ్యాజ్యంపై విచారణ సందర్భంగా ధర్మాసనం, బాణాసంచాపై నిషేధం విధిస్తూ ఇంతకుముందు ఉత్తర్వులు జారీ చేశామని అందుకు తగిన కారణాలను తెలిపామని పేర్కొంది. బాణాసంచా నిషేధంపై మా ఉత్తర్వు అమలులో ఉండేలా చూడాలని విస్తృత ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ ఉత్తర్వులు జారీ చేశామని జస్టిస్ ఎంఆర్ షా అన్నారు.



**ధరణి వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా ఉత్తమ తాసిల్దారు లను ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్.జిల్లా ఉత్తమ తాసిల్దార్ గా ప్రశంసా పత్రం అందుకున్న మధిర తాసిల్దార్ సైదులు.మధిర తాసిల్దార్ సైదులును శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రం అందించిన జిల్లా కలెక్టర్ గౌతమ్.**

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో వివాదం

### భట్టి, కమల్ రాజు మధ్య పరస్పర విమర్శలు
### కాంగ్రెస్, టీఆర్ఎస్ వర్గీయుల మధ్య తోపులాట




మధిర అక్టోబర్ 29 ప్రజా పాలన ప్రతినిధి : మధిర తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే భట్టి విక్రమార్క,జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు హాజరయ్యారు. ముందుగా మాట్లాడిన కమల్ రాజు అధికారిక కార్యక్రమాలకు ప్రతిసారి మల్లు భట్టి విక్రమార్క ఆలస్యంగా వస్తున్నారని దీనివల్ల ప్రజా ప్రతినిధులు అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు అంతేకాకుండా మధిర నియోజకవర్గంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆలస్యంగా అందటానికి కూడా భట్టి విక్రమార్క సకాలంలో సంతకాలు చేయకపోవడమే కారణమని పేర్కొన్నారు. ఆ తర్వాత భట్టి విక్రమార్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గంలో కళ్యాణలక్ష్మి చెక్కులు ముఖ్యమంత్రి పంపిణీ చేయడం లేదన్నారు. పరిపాలనలో బిజీగా ఉండటంవల్ల ముఖ్యమంత్రికి అది సాధ్యం కాకపోవచ్చు. ప్రతిపక్ష నేతగా నేను కూడా బిజీగా ఉన్నా మధిర నియోజకవర్గంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ సకాలంలోనే పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు రాష్ట్రంలో బడ్జెట్ లేకపోవడం వల్లే కళ్యాణ లక్ష్మి చెక్కులు రావడం ఆలస్యం జరుగుతుంది తప్ప తన వల్ల కాదన్నారు. ఈ నెల 26వ తేదీన కళ్యాణలక్ష్మి చెక్కులు వస్తే తాను వెంటనే సంతకం చేశానని ఆయన తెలిపారు. ఒకవేళ ఇతరత్రా పనులు వల్ల తాను రాకపోతే లబ్ధిదారులకు తక్షణమే చెక్కులు అందించాలని గతంలో తహసిల్దార్ కు చెప్పటం జరిగిందని భట్టి చెబుతున్న సమయంలో.. జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మధ్యలో మాట్లాడుతూ మండల ప్రజాప్రతినిధులు లేకుండా చెక్కులు ఎలా పంపిణీ చేస్తారు అంటూ అనటంతో.. భట్టి విక్రమార్క కల్పించుకొని సభా మర్యాద పాటించాలని కమల్ రాజు కి భట్టీ చెప్పటంతో. తెరాస కాంగ్రెస్ కార్యకర్తల ఒక్కసారిగా లేచి వాగ్వాదానికి దిగారు. అనంతరం ఇరు పార్టీల కార్యకర్తలు తోపులాడుకున్నారు. సమాచారం అందుకున్న సీఐ మురళి సంఘటనా స్థలానికి చేరుకొని ఇరు పార్టీ నేతలకు సర్ది చెప్పటంతో ఇరు పార్టీలకు చెందిన నాయకులు శాంతించారు. అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు.

## కోలాట బృందానికి చీరలు గజ్జెలు పంపిణీ



వలిగొండ అక్టోబర్ 29 ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో గురువారం కోలాటబృందం సభ్యులకు స్థానిక శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి తన సొంతనిధులతో అందజేసిన 45 వేల విలువగల చీరలు, గజ్జెలు,కోలలను స్థానిక సర్పంచ్ శివరాత్రి ఎల్లమ్మ శుక్రవారం అందజేశారు. అనంతరం కోలాట బృందం 30 రోజులుగా కోలాట శిక్షణ పూర్తి అయిన సందర్భముగా గ్రామంలో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివరాత్రి సాయిలు,వార్డు సభ్యులు శివరాత్రి నరసింహ,బద్దం అపర్ణ,వరికుప్పల ముత్తమ్మ,ఆలకుంట్ల పద్మ,ఈర్లపల్లి శ్రీను, అరూర్ ఏఎన్ఎం శోభ రాణి,తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు శివరాత్రి శ్రీనివాస్, తెరాస మండల యూత్ ఉపాధ్యక్షులు ఆలకుంట్ల రాజు, శివరాత్రి వేణు, ఆలకుంట్ల భాస్కర్, బద్దం నర్సింహ రెడ్డి, శివరాత్రి వెంకటేష్, వరికుప్పల మహేష్, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాఅభివృద్ధికి దాతల చేయూత అభినందనీయం

### దళిత రత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్



రంగారెడ్డి జిల్లా (ప్రజా పాలన) :ఈరోజు చేవెళ్ల మండలం కమ్మెట ప్రాథమిక పాఠశాల లో సీనియర్ జర్నలిస్టు, అంబేద్కరిస్టు ,డాక్టర్ బీ అర్ అంబేడ్కర్ జాతీయ అవార్డు గ్రహీత కడమంచి నారాయణ దాస్ 100 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా దళిత రత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చదువు కోసం నోటుపుస్తకాలను, పెన్నులను అందజేయాలని ముందుకు వస్తున్న దాతలను ఆయన కొనియాడారు. దీనిలో భాగంగా నారాయణ దాన్ విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేయడం అభినందనీయం అని అన్నారు.



విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్ లో గొప్పవారు కావాలని సూచించారు. గ్రామ సర్పంచ్ తులసీ రాజు, ఉపసర్పంచ్ కృష్ణ లు మాట్లాడుతూ చదువులో విధ్యారులు ఎప్పుడూ ముందంజలో ఉండి రేపటి పౌరులుగా ఎదగాలని తెలిపారు. డాక్టర్ బీ అర్ అంబేడ్కర్ జాతీయ అవార్డు గ్రహీత కడమంచి నారాయణదాస్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మహనీయులు డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్, చదువులతల్లి సావిత్రీ భాయి పులే , మహాత్మా జ్యోతీ రావు పూలే చరిత్రలు కూడా తెలుసుకోవాలని అన్నారు. విద్యార్థులు ఈ దేశభవిష్యత్ నిర్మాణానికి భాగస్వాములు కావాలని కోరారు. అందుకు విద్యార్థులు కష్టపడి చదువాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త, కొండకల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, సీనియర్ జర్నలిస్టు లు జాతీయ సేవరత్న అవార్డు గ్రహీతలు కడమంచి ఆనంద్, పడాల శ్రీనివాస్, గ్రాపెద్దలు మాధవ్ గౌడ్, కమ్మెట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, సుగుణ, యాదగిరి, విద్యా కమిటీ చైర్మన్లు పాండు, శ్రీనివాస్, గ్రామ పెద్దలు జంగయ్యలు, తూర్పాటి మహేష్, పాండు, సురేష్ లు పాల్గొన్నారు.

## మేయర్ అధ్యక్షతన సమావేశం



బాలాపూర్:అక్టోబర్29 ప్రజాపాలన ప్రతినిధి : బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని కార్యాలయంలో గురువారం సీడీ ఎం ఏ వారి ఆదేశానుసారంగా మేయర్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ముందుగా కార్యాలయ మేనేజర్ శ్రీధర్ రెడ్డి సమావేశం అజెండాని ప్రవేశపెట్టారు. గతంలో వ్యాపారాల స్వభావాన్ని బట్టి ఉన్న షాపుల లైసెన్స్ ఫీజులను ప్రస్తుతం రోడ్ కొలతలు ఆధారంగా మార్చడం జరుగుతుందని, కొలతల ఆధారంగా బట్టి పునరుద్ధరణ చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సందర్భంగా మేయర్ చిగురంత పారిజాత నరసింహారెడ్డి మాట్లాడుతూ.... సింగిల్ రోడ్డులో ఉన్న షాపులకు ఎస్ ఎఫ్ టి కి మూడు రూపాయల చొప్పున, డబల్ రోడ్డు లో ఉన్న షాపులకు ఎస్ ఎఫ్ టి కి ఐదు రూపాయలు చొప్పున, మల్టిపుల్ రోడ్డులో ఉన్న షాపులకు ఎస్ ఎస్ టి లకు ఆరు రూపాయల చొప్పున విధించినట్లు కార్పొరేషన్ మేయర్ అన్నారు. తాత్కాలిక వ్యాపారానికి సంబంధించిన ఫీజులను కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసిన విధంగా ఫీజులు కేటాయించాలని సభలో అందరూ ఆమోదించారని పేర్కొన్నారు. ఆమోదించిన తీర్మానాన్ని కలెక్టర్ కు పంపించి అక్కడి నుంచి అనుమతి రాగానే కొత్త రేటు అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, డీఈఈ అశోక్ రెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్వో ఓ చంద్రశేఖర్ రెడ్డి, కార్పొరేషన్ అధికారులు, కార్పొరేషన్ కార్పొరేటర్లు పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, పెద్ద బావి శోభ ఆనంద్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, సూర్ణగంటి అర్జున్, జెనీగ పద్మ ఐలయ్య, రామిడి మాధురి వీర కర్ణ రెడ్డి, లిక్కి మమతా కృష్ణారెడ్డి, భీమిడి స్వప్న జంగారెడ్డి, సంరెడ్డి స్వప్న వెంకట రెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, గడిగా శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, చుక్క శివ కుమార్, యా థం పవన్ కుమార్ యాదవ్, తోట శ్రీధర్ రెడ్డి, గుడెపు ఇంద్రసేన, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, బొద్ర మో ని రోహిణి రమేష్ ముదిరాజ్, ముత్యాల లలిత కృష్ణ, బాలు నాయక్, వంగేటి ప్రభాకర్ రెడ్డి, రామోజీ అమితా శ్రీశైలం చారి, అనిత ప్రభు, కో ఆప్షన్ సభ్యులు మర్రి జగన్మోహన్ రెడ్డి, రఘునందన్ చారి, సమైక్య జ్యోతి అశోక్, ఖలీల్ పాషా, ఇతరులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కోవిడ్ వాక్సిన్ కార్యక్రమం: ఎంపీడీఓ విజయభాస్కర్ రెడ్డి, వెంకటేష్



మధిర అక్టోబర్ 29 ప్రజా పాలన ప్రతినిధి : మండల పరిధిలో గల రెండు పిహెచ్సి లు మాటూరుపేట, దెందుకూరు పరిధిలో గల అన్ని గ్రామాల్లో కోవిడ్ వాక్సిన్ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతున్నాదని ఎంపీడీఓ విజయభాస్కర్ రెడ్డి రెండు %జూష్ట్రఎ% ల వైద్య అధికారులు %ణతీ%. వెంకటేష్ మరియు %ణతీ%. శశిధర్ తెలియపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18ం మరియు సీనియర్ సిటిజన్లు రెండవ డోస్ మరియు మొదటి డోస్ తప్పక వేయుంచుకోవాలని తెలియజేసినారు. ఈ రోజు రాయపట్నం ,మహాదేవపురం, సిరిపురం, మాటూరుపేట, దెందుకూరు గ్రామాల నందు ఇంటింటా కోవిడ్ వాక్సిన్ సర్వే మరియు నిర్వహణ పరిశీలించి పారా మెడికల్ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. 100%రెండవ డోస్ టార్గెట్ పూర్తి చేయాలనీ వారు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పరివేక్షకులు సుబ్బలక్ష్మి, లంకా కొండయ్య, కాంతలీల అంగన్వాడీలు ఎఎన్ఎం లు జిపి సెక్రటరీలు ఐకేపీ సిబ్బంది ఆశ కార్యకర్తలు మరియు ఆయా గ్రామ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓ.వి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నందు | ఎర్రుపాలెం | 7416156349 |


## ఎమ్మెల్యే డా.సంజయ్ ను కలిసిన మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్



జగిత్యాల, అక్టోబర్, 29 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా నూతనంగా నియమకమైన వై. సత్యనారాయణ శుక్రవారం ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు.

## వ్యాక్సినేషన్ ప్రతి ఒక్కరు వేసుకోవాలి



బీరుపూర్, అక్టోబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ కండ్లపల్లి రంగసాగర్ తుంగూర్ బీరుపూర్ తదితర గ్రామాల్లో కరోనా నిర్మూలనా వ్యాక్షినేషన్ ప్రతీ ఒక్కరు తప్పకుండ తీసుకుని హుమ్యూనిటిని పెంచుకోవలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లారెడ్డి ఎంపీవో రాజు సర్పంచులు గుడిసె శ్రీమతి బోడ స్వప్న పర్వతం రమేష్ గర్షకుర్తి శిల్ప ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు తదితరులు ఇంటింటికి తిరిగి వ్యాక్షినేషన్ తీసుకోవాలని సూచించారు.

## ఇంటింటికి తిరిగి వ్యాక్సినేషన్ సర్వే



సారంగాపూర్, అక్టోబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల్ పెంబట్ల గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ వ్యాక్షినేషన్ తీసుకోని వారు టీకా తప్పకుండ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శివాజీ ఎంపీడీఓ వెంకటేశం ఎంపీవో శశికుమార్ రెడ్డి ఏపీవో రాజేందర్ సర్పంచ్ బొడ్డుపల్లి రాజన్న అంగన్వాడీ టీచర్స్ వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు తదితరులు ఇంటింటికి వెల్లి సర్వే చేసి వ్యాక్షినేషన్ తీసుకోవాలని సూచించారు.

## మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్



జగిత్యాల, అక్టోబర్, 29 (ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ 12 వార్డ్ కి చెందిన ఎక్కలదేవి గంగజల, ఎక్కలదేవి వందన, ఎక్కలదేవి మల్లిక ముగ్గురు ధర్మాసముద్రం లో పడి మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల జిల్లా ఆసుపత్రిలో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పరామర్శించినారు. ఎమ్మెల్యే వెంట పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద్ రావు, ఎస్సి విభాగం అధ్యక్షుడు పవన్, రాజేశ్వర్ రావు, గంగారాం, మల్లేష్, గంగమలు,డాన్ శ్రీను,క్రాంతి, రాజాం, తదితరులు ఉన్నారు.

## ఉప్పల్ ఎక్సైజ్ కార్యాలయంలో గంజాయి నిషేధంపై పోస్టర్ విడుదల



మేండిపల్లి, అక్టోబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి ) గంజాయ్, డ్రగ్ నిషేధం పై ప్రజలకు యువతకు అవగాహన కల్పించడం కొరకు రద్దీ ప్రదేశాలలో పోస్టర్లను అంటిస్తున్నామని ఉప్పల్ ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. ఎక్సైజ్ విభాగం డిప్యూటీ కమిషనర్ డేవిడ్ రవికాంత్, డిపిఈఓ అరుణ కుమార్ ఆ దేశాల ప్రకారం శుక్రవారం ఉప్పల్ ఎక్సైజ్ కార్యాలయంలో పోస్టర్ను సీ ఐ చంద్రశేఖర్ గౌడ్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు మహేశ్వర్ రెడ్డి, నాగార్జున, హైమావతి సిబ్బంది పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నాయకులు వెంకటేష్ కు ఘన నివాళి



యాదాద్రి అక్టోబర్ 29 వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు జువ్వగాని వెంకటేశం గురువారం రాత్రి గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. శుక్రవారం స్థానిక శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి మృతునికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అతని అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయం చైర్మన్ జడల అమరేందర్ గౌడ్,మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్, ఇందూరు విద్యా సంస్థల చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి, ఎంపిటిసిలు పలుసం రమేష్, నోముల మల్లేష్ నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, దేగల పాండు,మాద శంకర్ గౌడ్,మామిడ్ల రత్నయ్య, వలిగొండ టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి,జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## ఆత్మకథలు - కథనాలు

ఇలా స్వీయ చరిత్రలు రాయడంలో అనేక సమకాలిక ఇబ్బందులు ఉంటాయి. అందుకని మాజీ ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు 'లోపలి మనిషి' అనే స్వీయ చరిత్రను థర్డ్ పర్సన్‌లో ఒక నవలా రూపంలో పేర్లు మార్చి వ్యక్తిత్వాలను కాస్త మార్చి, సామాజిక పరిణామాలను సమీకరించి, సంశ్లేషించి రాశారు. ఇలా నేను కూడా అనేక పరిమితులను ఎదుర్కొన్నాను. కొన్ని సంఘటనలను రాసినప్పుడు అది అట్లా జరగలేదు అని కొందరు అభ్యంతరం చెప్పారు. అందువల్ల దాన్ని రాయడమా, వదిలివేయడమా, వాళ్ళు చెప్పిన పద్ధతిలో రికార్డు చేయడమా అనే ప్రశ్న ముందుకు వచ్చింది. చాలామేరకు అలాంటి సంఘటనలే వదిలివేస్తే మంచిది కదా! ఎందుకంటే అవి రాసిన తర్వాత వారు దానిపై చర్చలేవదీస్తారు. జీవిత చరిత్ర అసలు విషయం పక్కకు పోతుంది. ఆ సంఘటననే రికార్డు చేయలేదనుకో వాళ్ళు కూడా చరిత్రలో రికార్డు కాకుండా పోతారు. వారి చరిత్ర రికార్డు చేసి, విమర్శల పాలవడం ఎందుకు? అని అనిపించి చాలా సంఘటనలను, వ్యక్తులను, సన్నివేశాలను వదిలివేయాల్సి వచ్చింది. తద్వారా ఏమి మిగలుతుంది? ఆ మిగిలిందే రికార్డు చేయడం జరుగుతున్నది. తద్వారా ఒక గొప్ప నవలగా, ఒక గొప్ప టీవీ సీరియల్‌గా, ఒక గొప్ప సినిమాగా అనేక సంఘర్షణలతో, సన్నివేశాలతో, సంఘటనలతో, దృశ్యాలతో చిత్రించాల్సిన స్వీయ చరిత్ర అవన్ని తొలిగించిన తర్వాత మిగిలిన డాక్యుమెంటరీగా రాయాల్సి వచ్చింది. నా జీవిత చరిత్ర రాసేవారికి, నా జీవిత చరిత్రపై రాజ్‌మోహన్ గాంధీ వలె మరిన్ని పరిశోధనలు చేసేవారికి అవకాశమిస్తూ... ఆ విషయాలను నా స్వీయ చరిత్రలో వదిలివేశాను.

స్వీయ చరిత్ర రూపొందే క్రమంలో అనేక స్వీయ చరిత్రలను చదివాను. వాటిల్లో బాగా నచ్చింది మాగ్జిమ్ గోర్కీ 'నా బాల్యం', దర్శి చెంచయ్య 'నేను-నాదేశం'. చాలామందికి గాంధీజీ 'సత్యశోధన' బాగుంటుంది. నన్ను కూడా అలా అలా రాస్తే బాగుంటుంది అని కొందరు కోరారు. నాది గాంధీజీ వంటి జీవితం కాదు. నాది స్వీయ చరిత్రను మాగ్జిమ్ గోర్కీ రాసిన 'నా బాల్యం' వంటి పద్ధతిలో రాయడమే సాధ్యం. నేను కూడా అలా అనుకొని చాలా కష్టపడ్డాను. కుదరలేదు.

ఆచార్య తిరుమల రామచంద్ర హంపి నుండి హరప్పా దాక పుస్తకంలో తొలి 25 ఏళ్ళ జీవితాన్ని మాత్రమే రాశారు. ప్రతి చాప్టర్‌కు పైన, చివరన కొన్ని శ్లోకాలు ఇచ్చారు. నేను కూడా ఇలా తొలి 20 ఏళ్ళకు పరిమితమైన అన్ని విషయాలను రికార్డు చేస్తే బాగుంటుంది అని అనుకొన్నాను. అందుకు మరో కారణం కూడా ఉంది. 1969లో 'జై తెలంగాణ' ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం నాటికి నాకు 20 ఏళ్ళు. ఆ ఉద్యమం ప్రారంభంతో ముగించి, రెండవ భాగంలో ఆ ఉద్యమం విస్తృతంగా చిత్రించడంతో ప్రారంభం కావచ్చు అనుకున్నాను. అట్లా అనుకొని మొదటి భాగాన్ని విస్తరిస్తూ వెళ్ళాను.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## ఆళ్ళపాడు లో వ్యాక్సినేషన్ ఇంటింటా సర్వే కార్యక్రమం



బోనకల్, అక్టోబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని అళ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు ఆధ్వర్యంలో కొనసాగుతున్న కోవిడ్ వ్యాక్సిన్ ఇంటింటా సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు . గ్రామంలో ప్రతి ఇంటిలో టీకా వేసుకున్నారా లేదా ఎంత మంది 1వ డోసు వేసుకున్నారు 2వ డోస్ ఏంత మంది వేసుకున్నారు , ఎవ్వరూ ఏ నేలలో వేసుకున్నారు 2వడోసు ఎప్పుడు వేసుకోవాలి వేసుకొని వారికి సూచనలు సలహాలు ఇస్తూ టీకా వేసుకోనే విధంగా ప్రతి ఒక్కరు ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని టీకా వేసుకోనేందుకు ఈ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. టికా వేసుకొని వారికి వారి వేంటనే ఏఎన్ఎం తిరుపతమ్మ చే టికావేయించడం జరిగింది ది. గ్రామంలో 2 టీములుగా సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, ఏఎన్ఎం తిరుపతమ్మ , గ్రామ పంచాయతీ కార్యదర్శి పరశురామ్ ,అంగన్వాడి టీచర్లు పద్మ ,హుస్సేన్ బీ ,గౌరమ్మ ఆశా కార్యకర్తలు కళావతి, రత్నకుమారి మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది నాగరాజు నరేష్ పాల్గొన్నారు.

## కళ్యాణాలక్ష్మి, షాదిముభారక్ చెక్కుల పంపిణీ



మధిర అక్టోబరు 29, ప్రజాపాలన ప్రతినిధి:మధిర తహసీల్దార్ కార్యాలయంలో లో కళ్యాణాలక్ష్మి,షాధిముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేసిన మధిర శాసన సభ్యులు మల్లుభట్టి విక్రమార్కఈ కార్యక్రమంలో.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుసూరంసెట్టి కిశోర్పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు %ంఎ% సెల్ మండల అధ్యక్షుడు దారా బాలరాజు నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మునిసిపల్ కౌన్సిలర్లు కోన ధని కుమార్,మునుగోటి వెంకటేశ్వర్లు, సైదల్లి పురం సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబుమండల,పట్టణ %అఐబఎ% అధ్యక్షులు కోరం పల్లి చంటి,షేక్ బాజిపట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షైక్ జహంగీర్పట్టణ %ంఎ% సెల్ అధ్యక్షుడు గద్దల లాలయ్యపట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్ర ఉద్దండయ్యమాజీ సర్పంచ్ కర్నాటి రామారావులి,కాంగ్రెస్ నాయకులు పత్తేపురపు సంగయ్య,షేక్ కరిముల్లా..ఆదిములం శ్రీనివాస్ రావు,మైలవరపు చక్రి..తలుపుల వెంకటేశ్వర్లు, బానోతు రమణ,వనామా పిచ్చియ్యమొదలుగువారు పాల్గొన్నారు....

## జాతీయ శివాజీ ట్రయల్ ట్రెక్కింగ్ క్యాంపుకు ఆలేరు నివాసి దూడల వెంకటేష్ ఎంపిక



యాదాద్రి జిల్లా అక్టోబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి: మహారాష్ట్ర డైరెక్టరేట్ లోని కొల్హాపూర్ ఎన్.సి.సి గ్రూప్ హెడ్ క్వార్టర్స్ లో జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న శివాజీ ట్రెక్కింగ్ క్యాంపు 2021 కి ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్.సి.సి అధికారి దూడల వెంకటేష్ ఎంపిక అయినట్లు కమాండింగ్ అధికారి లేఖ ద్వారా తెలిపారన్నారు. నవంబర్ నెల 28వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు మహారాష్ట్ర డైరెక్టరేట్ లోని కొల్హాపూర్ ఎన్.సి.సి గ్రూప్ హెడ్ క్వార్టర్స్ జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న శివాజీ ట్రెక్కింగ్ క్యాంపు 2021 కి ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్.సి.సి అధికారి దూడల వెంకటేష్ ఎంపిక అయినట్లు నియామక పత్రాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అందినట్లు సమాచారం. శివాజీ ట్రెక్కింగ్ క్యాంపు 2021శిబిరం సుందరమైన సహ్యాద్రి పర్వత శ్రేణులలో ఉన్న కొల్హాపూర్ కేంద్రంగా కఠిన భూభాగం, సుందరమైన పచ్చదనంతో కూడుకొని ఉన్న పర్వత సానువులలో సాగుతుంది. శివాజీ ట్రెక్కింగ్ క్యాంపు 2021 శిబిరానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి ఎంపికయిన ముగ్గురిలో యాదాద్రి – భువనగిరి జిల్లా శారాజిపేట గ్రామ వాసులు అయిన ఆలేరు ఎన్.సి.సి దూడల వెంకటేష్ ఒకరు కావడం చాలా సంతోషంగా ఉందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ శివాజీ ట్రయల్ ట్రెక్కింగ్ క్యాంపు ద్వారా ఎన్.సి.సి. క్యాడెట్స్ లో ధైర్యం, దృఢ సంకల్పం, పట్టుదల, కృషి మరియు నాయకత్వ లక్షణాలు పెంపొందడంతో పాటు జట్టు స్ఫూర్తి కూడా అలవాటు అవుతుందని ఎంపికైన ఎన్.సి.సి. అధికారి దూడల వెంకటేష్ తెలిపారు. ఆలేరు ప్రాంత నివాసితులు మహారాష్ట్ర డైరెక్టరేట్ లోని కొల్హాపూర్ ఎన్.సి.సి గ్రూప్ హెడ్ క్వార్టర్ జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న శివాజీ ట్రెక్కింగ్ క్యాంపు 2021 కి ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.నారాయణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పలు ఉచిత సేవా కార్యక్రమాలు చేపడుతున్న మాటూరు గ్రామానికి చెందిన తాల్క ట్రస్టు సభ్యులు, యన్.సి.సి విద్యార్థులు, స్నేహితులు తదితరులు దూడల వెంకటేష్ కు అభినందనలు తెలియజేశారు.

## మంత్రి శ్రీనివాస్ యాదవ్ చొరవతో తీరనున్న డ్రైనేజీ సమస్య: టిఆర్ఎస్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్



హైదరాబాద్(ప్రజాపాలన సిటీ బ్యూరో) :ఒక చిన్న వర్షానికే ఇండ్లలోకి నీరు చేరి తీవ్ర సమస్యలు ఎదుర్కుంటున్నామన్న స్థానికుల విజ్ఞప్తికి స్పందించిన రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తక్షణమే నిధులు కేటాయించారని బన్సీలాల్ పేట కార్పొరేటర్ కుర్మ హేమలత, పద్మారావు నగర్ టిఆరెస్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. గత కొన్నేళ్లుగా వర్షాకాలం మొదలవడం తోనే ప్రజలు డ్రైనేజ్ వ్యవస్థ తో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకు రావడంతో మంత్రి ఆదేశాల మేరకు శుక్రవారం పద్మారావు నగర్ లోని సాయిబాబా టెంపుల్ వెనుక 26 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో నీరంతా ఇండ్లలోకి చేరి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజలు మంత్రి దృష్టికి తీసుకురాగా, స్పందించిన మంత్రి శ్రీనివాస్ యాదవ్ 26 లక్షల రూపాయలు మంజూరు చేయించారని చెప్పారు.



పైప్ లైన్ నిర్మాణ పనులు పూర్తయితే ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందని అన్నారు. పైప్ లైన్ పనులు సాయిబాబా దేవాలయం ఆవరణ లో నుండి చేపట్టాల్సి ఉన్నందున ఆలయ నిర్వాహకులతో సంప్రదింపులు జరిపి పనులు చేపట్టడం జరిగిందని వారు వివరించారు. సకాలంలో స్పందించి తమ సమస్య పరిష్కారానికి కృషి చేసిన మంత్రి శ్రీనివాస్ యాదవ్ కు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ఆలయ కమిటీ ప్రతినిధి యాదవరెడ్డి, గణేష్ టెంపుల్ సభ్యుడు వజీర్ మోహన్, టిఆరెస్ నాయకులు రాజు, మహేష్, సుధాకర్ రెడ్డి, హరిచారి, మహేందర్ గౌడ్, నాగలక్ష్మి, అమృత, కౌసల్య, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## పలు డివిజన్లలో సీసీ రోడ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన మేయర్ సామల బుచ్చిరెడ్డి కార్పొరేటర్లు



మేడిపల్లి, అక్టోబర్29 (ప్రజాపాలన ప్రతినిధి) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 20వ డివిజన్లోని సత్తిరెడ్డి కాలనీలో రూ 23 లక్షలతో సీసీరోడ్డు మరియు 23వ డివిజన్లోని అంబేద్కర్ నగర్ నుండి జ్యోతి నగర్ వరకు రూ 10 లక్షలతో డ్రైనేజి మరియు 25వ డివిజన్లోని ఇందిరా నగర్,కళానగర్ లలో 24 లక్షలతో సీసీరోడ్డు పనులను డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, స్థానిక కార్పొరేటర్ లతో కలిసి మేయర్ సామల బుచ్చిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు జడిగే మహేందర్ యాదవ్,రాసాల వెంకటేష్ యాదవ్ మరియు జక్కల పద్మ రాములు,గుర్రాల రమ వెంకటేష్ యాదవ్, దొంతరబోయిన మహేశ్వరి కృపాసగర్ ముదిరాజ్. కో ఆప్షన్ సభ్యులు బద్ధుల సుగుణ సత్యనారాయణ,సీనియర్ నాయకులు కొత్త రవిగౌడ్,జక్కల రాములు,బద్ధుల సత్యనారాయణ,తోటకూర శ్రీశైలంతో పాటు కమిషనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా పరిశీలించిన చైర్ పర్సన్ మొండితోక లతా జయాకర్



మధిర అక్టోబర్ 29 ప్రజా పాలన ప్రతినిధి :మున్సిపాలిటీ పరిధిలోని పారిశుద్ధ్య కార్యక్రమాలపై ఈరోజు తెల్లవారుజామున మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొంతమంది వర్కర్లు సరిగా పని చేయట్లేదు అనే కారణంతో వెంట ఉండి వారితో పని చేయించారు. పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మేస్త్రి లకు రోజువారి కూలీలకు సూచించారు. ఎప్పటికప్పుడు మునిసిపాలిటీల్లో పారిశుద్ధ్య పనులు శుభ్రంగా ఉండేటట్లు చేపట్టాలని అశ్రద్ధ ఊహించ వద్దని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని వన్ టౌన్ లో చైర్ పర్సన్ ఆకస్మికంగా పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.

## కృష్ణానగర్ లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎం ఎల్ ఎ మాగంటి గోపీనాథ్



హైదరాబాద్(ప్రజాపాలన సిటీ బ్యూరో) :ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడూ ముందుంటారని ఆయన చొరవతో ప్రతీ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తవడం సంతోషంగా ఉందన్నారు జూబ్లీహిల్స్ ఎం ఎల్ ఎ మాగంటి గోపీనాథ్.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ని కృష్ణానగర్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన కోటి 90 లక్షల రూపాయలతో వర్షపు నీటి నూతన నాలా పనులకు ,కోటి 10 లక్షల వ్యయంతో బిటి రోడ్డు పనులను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ.. చిన్న వర్షానికే లో ప్రతీ ఇంటిలోకి నీరు చేరి పండుగలు సైతం జరుపుకోలేని పరిస్థితిలో కృష్ణానగర్ ప్రజలు నరకయాతన అనుభవించారని,ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడూ ముందుంటారని వారి ఆదేశాలతో ఈ నూతన నాలా పనులు,బిటి రోడ్డు పనులు తొందరగా పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు యూసుఫ్ గూడ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్,స్థానిక టి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణానగర్ లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎం ఎల్ ఎ మాగంటి గోపీనాథ్



హైదరాబాద్(ప్రజాపాలన సిటీ బ్యూరో) :ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడూ ముందుంటారని ఆయన చొరవతో ప్రతీ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తవడం సంతోషంగా ఉందన్నారు జూబ్లీహిల్స్ ఎం ఎల్ ఎ మాగంటి గోపీనాథ్.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ని కృష్ణానగర్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన కోటి 90 లక్షల రూపాయలతో వర్షపు నీటి నూతన నాలా పనులకు ,కోటి 10 లక్షల వ్యయంతో బిటి రోడ్డు పనులను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ,చిన్న వర్షానికే లో ప్రతీ ఇంటిలోకి నీరు చేరి పండుగలు సైతం జరుపుకోలేని పరిస్థితిలో కృష్ణానగర్ ప్రజలు నరకయాతన అనుభవించారని,ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడూ ముందుంటారని వారి ఆదేశాలతో ఈ నూతన నాలా పనులు,బిటి రోడ్డు పనులు తొందరగా పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు యూసుఫ్ గూడ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్,స్థానిక టి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దారా రాములు కి ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్



బోనకల్, అక్టోబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఈరోజు గోవిందాపురం ఏ గ్రామంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు దార రాములు అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంలో గ్రామ సర్పంచ్ బాగం శ్రీను వాసరావు స్పందించి దార రాములు కి ఐదు వేలు ఆర్థిక సాయం చేసినారు. ఈ కార్యక్రమంలో కావురి శంకర్రావు , మరియు మేడేపలీ కోటేశ్వరరావు , మరియు ఆశా వర్కర్ ఇస్రం దేవమణీ, గండమాల ఆనందరావు, మరియు గ్రామ పంచాయితీ వర్కర్ దార సురేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .



## ఈ యంగ్ ఫిల్మ్ మేకర్ కి కూడా బాలయ్య ఛాన్స్ ఇచ్చేయెుచ్చేమో?



నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా ప్రస్తుతం తన మాస్ దర్శకుడు బోయపాటి శ్రీనుతో చేసిన భారీ బడ్జెట్ సినిమా "అఖండ" కంప్లీట్ చేసి రిలీజ్ కి రెడీ చేసిన సంగతి తెలిసిందే. మరి ఈ సినిమా అనంతరం వచ్చిన గ్యాప్ లో బాలయ్య ఊహించని విధంగా ఓ ఓటిటి షో ఒకే చేసి మరో కిక్ ఇచ్చారు. అయితే ఇపుడు బాలయ్య ను గమనిస్తే కంప్లీట్ చేంజ్ కనిపిస్తుంది.కొత్త దర్శకులకి మంచి ఫామ్ లో ఉన్నవాళ్ళకి అవకాశం ఇస్తూ తన నుంచి మరింత కొత్తదనం అందిస్తున్నారు. అయితే ఇదే క్రమంలో బాలయ్య టాలీవుడ్ కి దొరికిన మరో యంగ్ ఫిల్మ్ మేకర్ ప్రశాంత్ వర్మతో ఓ సినిమా చెయ్యొచ్చేమో అనిపిస్తుంది. తన ఆహా షో "అన్ స్టాప్పబుల్" ను ప్రశాంత్ నే దర్శకత్వం వహిస్తున్నాడు.తాను బాలయ్యతో చేసిన ఫస్ట్ ప్రోమో కట్ ను చూస్తే నెవర్ బిఫోర్ విజువల్స్ అలాగే బాలయ్యను ప్రెజెంట్ చేసిన విధంగా ప్రతీ ఒక్కరినీ ఇంప్రెస్ చేసింది. సో ఎలాగో దీనికి వర్క్ చేసిన ఈ ఇద్దరు ఫ్యూచర్ లో ఓ ఫుల్ ఫ్లెడ్జ్ సినిమాతో వస్తే మంచి విజువల్ ట్రీట్ కన్ఫర్మ్ అని చెప్పాలి.

## చివరి దశ షూటింగ్‌లో "తీస్ మార్ ఖాన్"..!



టాలీవుడ్ యంగ్ హీరో ఆది సాయి కుమార్ కథానాయకుడిగా, గ్లామరస్ హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ కథానాయికగా నటిస్తోన్న తాజా చిత్రం "తీస్ మార్ ఖాన్. విజన్ సినిమాస్ బ్యానర్‌పై నాగం తిరుపతి రెడ్డి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. హై యాక్షన్ వోల్టేజ్ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాకి కళ్యాణ్ జి గోగణ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా నుంచి విడుదలైన్ ఫస్ట్ లుక్‌కి మంచి ప్రేక్షకాదరణ లభించింది. హీరో ఆది సాయి కుమార్ పవర్ ప్యాక్డ్ లుక్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సినిమాలో మూడు వేరియేషన్స్ ఉన్న పాత్రలు పోషిస్తున్న ఆది సాయి కుమార్ ఈ పోస్టర్‌లో నెవర్ బిఫోర్ అనే రేంజ్ లో కనిపించి అందరినీ అలరించారు. ఈ సినిమాలో పాయల్ రాజ్‌పుత్ పాత్ర ఇప్పటి వరకు ఆమె చేసిన చిత్రాలకు భిన్నంగా, ఇది వరకు చూడని సరికొత్త క్యారెక్టరైజేషన్‌తో ఉండనుంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ గోవాలో జరుగుతుంది. హీరో, హీరోయిన్స్‌పై మంచి రొమాంటిక్ సాంగ్‌ను చిత్రీకరిస్తున్నారు. ఆది సాయికుమార్ డాన్స్, పాయల్ రాజ్ పుత్ గ్లామర్ ఈ పాటకు ప్రధాన ఆకర్షణ కాగా సినిమా మొత్తానికి ఈ పాట హైలైట్‌గా నిలవనున్నట్టు తెలుస్తుంది. ఇదిలా ఉంటే ఈ సినిమాకు సాయి కార్తీక్ సంగీతం అందిస్తుండగా, బాల్ రెడ్డి సినిమాటోగ్రఫీ, మణికాంత్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ తుది దశకు చేరుకోగా త్వరలోనే ఈ సినిమాకి సంబంధించి మరిన్ని విషయాలు వెల్లడి కానున్నాయి.






## రవితేజ "ఖిలాడి" నుంచి బిగ్ అప్డేట్ వచ్చేసింది.!




మాస్ మహారాజ్ రవితేజ హీరోగా చేస్తున్న లేటెస్ట్ అండ్ పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ లో దర్శకుడు రమేష్ వర్మతో ప్లాన్ చేసిన భారీ యాక్షన్ ఎంటర్టైనర్ చిత్రం "ఖిలాడి" కూడా ఒకటి. రవితేజ కెరీర్ లోనే అత్యధిక బడ్జెట్ తో సాలిడ్ యాక్షన్ తో ఈ చిత్రాన్ని మేకర్స్ తెరకెక్కిస్తున్నారు. మరి ఇప్పుడు షూట్ ఫైనల్ టచ్ లో ఉన్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఈరోజు ఓ బిగ్ అప్డేట్ ని రివీల్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు.మరి ఇప్పుడు ఈ అప్డేట్ వచ్చేసింది. ఈ చిత్రం నుంచి ఆల్రెడీ ఫస్ట్ సింగిల్ వచ్చి మంచి రెస్పాన్స్ అందుకోగా ఇప్పుడు మేకర్స్ సెకండ్ సింగిల్ ని రిలీజ్ చెయ్యడానికి డేట్ ఫిక్స్ చేశారు. వచ్చే నవంబర్ 4న దీపావళి కానుకగా ఈ ఇంట్రెస్టింగ్ సాంగ్ ను రిలీజ్ చేస్తున్నట్టు కన్ఫర్మ్ చేశారు.ఇక ఈ చిత్రంలో మాస్ మహారాజ్ డ్యూయల్ రోల్స్ చేస్తుండగా డింపుల్ హయాతి మీనాక్షి చౌదరిలు హీరోయిన్స్ గా నటిస్తున్నారు. అలాగే దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాని పెన్ స్టూడియోస్ మరియు ఏ స్టూడియోస్ వారు సంయుక్తంగా నిర్మాణం వహిస్తున్నారు.

## స్టార్ అవ్వడానికి చివరి అస్త్రం సంధించిన హనీ



నాని నటించిన కృష్ణ గాడి వీర ప్రేమ గాథ సినిమా తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ మెహ్రీన్. తెలుగు లో ఈమె నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. కాని అదృష్టం కలిసి రాలేదో లేక మరేంటో కాని ఈ అమ్మడికి స్టార్స్ నుండి ఆఫర్లు అంతగా రాలేదు. కెరీర్ ఆరంభం నుండి ఇప్పటి వరకు కూడా స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు రాలేదు. రెండేళ్ల క్రితం ఆమె కెరీర్ ఖతం అయ్యిందనే అంతా అనుకున్నారు. చిన్నా చితకా ఆఫర్లు కాకుండా మంచి ఆఫర్లు రాకపోవడంతో ఆమె కూడా సినిమా లకు మెల్లగా గుడ్ బై చెప్పాలని పెళ్లికి ఫిక్స్ అయ్యిందనే వార్తలు వచ్చాయి. కొన్ని కారణాల వల్ల ఆమె పెళ్లి నిశ్చితార్థం తర్వాత ఆగిపోయింది. పెళ్లి క్యాన్సిల్ అవ్వడంతో మళ్లీ సినిమా లపై శ్రద్ద పెట్టడం మొదలు పెట్టింది.అవకాశాల కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేసిందట. తనకు పరిచయం ఉన్న ప్రతి ఒక్కరికి టచ్ లోకి వెళ్లిందట. ఈమద్య కాలంలో ఇన్ స్టా గ్రామ్ లో రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ తన అందంతో పాటు తాను ఏ పాత్రలు ఇచ్చినా చేసేందుకు సిద్దం అన్నట్లుగా హింట్ ఇస్తూ వచ్చింది. ఆమె షేర్ చేసిన హాట్ ఫొటో షూట్ లతో అందాల ప్రదర్శణకు కూడా ఓకే అన్నట్లుగా చెప్పకనే చెప్పింది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మెహ్రీన్ వంటి హీరోయిన్స్ స్కిన్ షో చేస్తే ఖచ్చితంగా మంచి ఆఫర్లు వస్తాయి అనే టాక్ ఎప్పటి నుండో ఉంది. ఇప్పుడు అదే పనిని మెహ్రీన్ చేసేందుకు సిద్దం అయినట్లుగా ఆమె ఎంపిక చేసుకుంటున్న సినిమా లు మరియు సోషల్ మీడియా పిక్స్ ను చూస్తుంటే అర్థం అవుతోంది.ఇండస్ట్రీలో ఆఫర్ల కోసం చివరి అస్త్రంగా ఎవరైనా అందాల ప్రదర్శణకు సిద్దం అవ్వడం. చాలా మంది హీరోయిన్స్ కెరీర్ ఆరంభం నుండి కాస్త పద్దతిగా కనిపించాలనుకుంటారు. ఎప్పుడైతే ఆఫర్లు తగ్గుతాయో... లేదా రావడం లేదు అనుకుంటారో అప్పుడు తమ వద్ద ఉన్న స్కిన్ సో అనే అస్త్రం ను బయటకు తీయడం జరుగుతుంది. స్టార్ అవ్వడం కోసం ఆ అస్త్రంను ఇప్పుడు మెహ్రీన్ తీసిందనే వార్తలు వస్తున్నాయి. ఈమె నటించిన మంచి రోజులు వచ్చాయి సినిమా విడుదలకు సిద్దంగా ఉంది. ఇక ఎఫ్ 3 సినిమా వచ్చే ఏడాది ఆరంభంలో విడుదల కాబోతున్న విషయం తెల్సిందే. ఈ రెండు సినిమాల్లో కూడా ఈమె కావాల్సినంత గ్లామర్ షో చేసిందని తెలుస్తోంది. ఈ సినిమాల తర్వాత ఖచ్చితంగా ఆమె కెరీర్ టర్న్ అవుతుందనే నమ్మకంను అభిమానులు కూడా వ్యక్తం చేస్తున్నారు. జూనియర్ మిల్కీ బ్యూటీ అంటూ పేరు దక్కించుకుని ఇండస్ట్రీలో గుర్తింపు దక్కించుకున్న మెహ్రీన్ ఆ రేంజ్ లో సక్సెస్ లను దక్కించుకుంటుందా అనేది ముందు ముందు చూడాలి.




## లా భీమ్లా"..థర్డ్ సింగిల్ పై ఎనలేని హైప్.!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు రానా దగ్గుబాటిల కాంబోలో తెరకెక్కుతున్న క్రేజీ రీమేక్ అండ్ మల్టీ స్టారర్ చిత్రం "భీమ్లా నాయక్". భారీ అంచనాలు నెలకొల్పుకున్న ఈ చిత్రం ఇప్పుడు శరవేగంగా షూటింగ్ ని జరుపుకుంటుంది. ఇక ఇదిలా ఉండగా ఈ సినిమాపై చిత్ర యూనిట్ ఎప్పటికప్పుడు అదిరే అప్డేట్స్ ని రివీల్ చేస్తూ వస్తుండగా నిన్న రెండు ఇంట్రెస్టింగ్ అప్డేట్స్ ని తెలియజేసారు.వాటిలో భీమ్లా నాయక్ థర్డ్ సింగిల్ కూడా ఒకటి. లాస్ట్ టైం ఈ సినిమా గ్లింప్స్ లో విన్న భీమ్లా టైటిల్ ట్యూన్ ఇప్పుడు విన్నా కూడా ప్రతీ ఒక్కరికీ సాలిడ్ ఎనర్జీ వస్తుంది. మరి ఇపుడు దానిని చిత్ర యూనిట్ రిలీజ్ చెయ్యడానికి సన్నాహాలు చేస్తున్నారు..ఇక ఈ అనౌన్సమెంట్ రావడంతోనే ఈ మాస్ సింగిల్ పై హైప్ ఒక లెక్కలో వచ్చేసింది. డెఫినెట్ గా భారీ రెస్పాన్స్ అందుకునే మరో సాంగ్ గా ఈ సినిమా నుంచి నిలుస్తుంది అని అంతా ఫిక్స్ కూడా అయ్యిపోయారు. మరి థమన్ కొట్టిన ఈ అవైటెడ్ ఆల్రెడీ చార్ట్ బస్టర్ సాంగ్ ని మేకర్స్ ఎప్పుడు రిలీజ్ చేస్తారో చూడాలి.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989